CHAITHANYA RATHAM THURSDAY 20 JULY 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ముస్లిం వర్గ మనోభావాలకు వ్యతిరేకంగా టీడీపీ ఎప్పుడూ పనిచేయదు. యూనిఫాం సివిల్ కోడ్‌పై ముస్లిం వర్గం నుంచి వచ్చిన సూచనలపై అధ్యయనం చేసి... అండగా నిలుస్తాం. ముస్లిం వర్గ సంక్షేమం, అభివృద్ధికి, ముస్లిం మత విశ్వాసాలకు టీడీపీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది. వాటికి కట్టుబడి ఉంటుంది.

– చంద్రబాబు నాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# 'కోడ్'పై ముస్లింలకు అండగా ఉంటాం



- వారి మనోభావాలకు వ్యతిరేకంగా టీడీపీ ఎప్పుడూ పనిచేయదు
- చంద్రబాబు స్పష్టీకరణ
- ముస్లిం సోదరులకు ఇస్లామియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కలిసిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లిం మత పెద్దలు, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు, పార్టీ మైనారిటీ నాయకులు
- కేంద్రం ప్రతిపాదిస్తున్న యూనిఫాం సివిల్ కోడ్ చట్టంపై తమ అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలిపిన మత పెద్దలు, నేతలు
- యూసీసీ వల్ల కేవలం ముస్లిం వర్గానికే నష్టం అనే వాదన తప్పని వివరించిన నేతలు
- మత స్వేచ్ఛకు అడ్డుపడే ఈ చట్టానికి మద్దతు ఇవ్వొద్దని చంద్రబాబు నాయుడుని కోరిన ప్రతినిధులు

7

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో

## యువగళంలో కొత్త ప్రయోగం



అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) తో కొత్త ప్రయోగం చేశారు. ఏఐ టెక్నాలజీ ద్వారా కృత్రిమ యాంకర్‌తో వార్తలు చదివేలా డిజైన్ చేశారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో లోకేశ్ యువగళం పాదయాత్ర షెడ్యూల్ వివరిస్తూ బుధవారం కృతిమ యాంకర్ వైభవితో వార్తలు చదివించారు. యువగళం అప్‌డేట్స్ ఇచ్చేలా కృత్రిమ యాంకర్‌తో వార్తల వీడియోలు చేస్తున్నారు. టీడీపీ అనుబంధ విభాగం ఐటీడీపీ ద్వారా ఈ కొత్త కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఏఐ టెక్నాలజీతోనే పార్టీ కార్యక్రమాలపై ప్రచారం సాగించే ఆలోచన లో టీడీపీ ఉంది. ఏఐ టెక్నాలజీతో మేనిఫెస్టో సహా పార్టీ కార్యక్రమాలు, అప్‌డేట్స్ ప్రజల్లోకి పంపేందుకు ప్రయత్నిస్తోంది. రాజకీయ పార్టీల చరిత్రలో తొలి ఏఐ యాంకర్ కాన్సెప్ట్ తమదే అని టీడీపీ అంటోంది.

## నేటి నుండే పార్లమెంట్ సమావేశాలు

- వాడి, వేడిగా జరిగే అవకాశం
- కేంద్రానికి ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ బిల్లు

22

బాధితులపైనే

## ఎదురు కేసులా?

- నరసరావుపేటలో దాడి చేసిందెవరో ప్రజలందరికీ తెలుసు
- ఎమ్మెల్యే ఆగడాలు డీజీపీకి కనిపించడం లేదా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

8



సైకోపాలన పోతేనే

# వలసల నివారణ సాధ్యం!

4

- పరిశ్రమల ఏర్పాటుతో ప్రకాశం యువతకు ఉద్యోగాలు
- వెలిగొండ పూర్తిచేసి, హార్టీకల్చర్ ను ప్రోత్సహిస్తాం
- ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ తో ఉద్యోగాలు భర్తీచేస్తాం
- పీజీ ఫీరీఎంబర్స్ మెంట్, విదేశీవిద్య మళ్లీ అమలుచేస్తాం
- కనిగిరి ప్రాంతంలో వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళిక
- వలసకార్మికులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 2105.9 కి.మీ. | 19-7-2023 నడిచిన దూరం: 13 కి.మీ. |
|---|---|---|

# 2100 కి.మీ.ల మజిలీకి చేరుకున్న యువగళం!

- అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకుకు శిలాఫలకం
- కనిగిరి నియోజకవర్గంలో యువనేతకు జననీరాజం
- నేడు కనిగిరి బహిరంగసభలో ప్రసంగించనున్న యువనేత



కనిగిరి: కనిగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో యువగళం పాదయాత్ర అడుగడుగునా జననీరాజనాల నడుమ ఉత్సాహంగా సాగుతోంది. 159వ రోజు దారిపొడవునా జనం యువనేతను కలిసి సమస్యలు చెబుతూ, ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు. యువనేతను గ్రామాల్లోకి స్వాగతిస్తూ మహిళలు హారతులతో నీరాజనాలు పట్టారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత భారీ గజమాలలతో యువనేతను సత్కరించి, నినాదాలతో హోరెత్తించారు. 159వరోజు యువగళం 2100కి.మీ. మజిలీకి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈ రోజు కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అజీస్ పురంవద్ద 2100కి.మీ. మైలురాయిని చేరుకోవడం సంతోషంగా ఉంది. అధికారంలోకి వచ్చాక అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టి, ఇంటింటికీ కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తానని హామీఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. పెద్దఅలవలపాడు క్యాంప్ సైట్ లో వలస కార్మికులతో సమావేశమైన యువనేత లోకేష్‌వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు.అనంతరం పెద్దఅలవలపాడు నుంచిప్రారంభమైన యువగళం పాదయాత్ర రామాపురం, గుడారివారిపాలెం, అజీస్‌పురం మీదు కనిగిరి శివారు శంకవరం క్యాంప్ సైట్‌కు చేరుకుంది. 159వ రోజు యువనేత లోకేష్ 13కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2105.9 కి.మీ. మేర పూర్తయింది. గురువారం సాయంత్రం కనిగిరి పామూరు బస్టాండులో నిర్వహించే బహిరంగ సభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

### తప్పుడు డాక్యుమెంట్లతో పొలం కబ్జాచేశారు!

- పెద్దిరెడ్డి సుబ్బలక్ష్మి, ములిగిమ్మ గ్రామం, పీసీపల్లి మండలం

మాకు 3.5ఎకరాల పొలం ఉంది. ఇది పూర్వం నుండి మా మామ పేరుతో ఉంది. 10 ఏళ్ళ క్రితం మా మామ చనిపోయారు. వర్షాభావ పరిస్థితివల్ల సాగుచేసుకోవడానికి నీరు అందుబాటులో లేదు. బతుకుదెరువు కోసం తాపీ పనికి హైదరాబాద్ వెళ్లాం. మేము ఊళ్లోలేక పోవడంతో మా గ్రామానికి చెందిన మణికంఠ అనే వైసీపీ నాయకుడు వాళ్ల అమ్మపేరుతో తప్పుడుడాక్యుమెంట్లు సృష్టించి,పొలం తమదంటూ అక్రమంగా లాక్కున్నారు. మమ్మల్ని పొలంలోకి కూడా దిగకుండా దౌర్జన్యం చేస్తున్నారు.

### పొలాన్ని కబ్జాచేసి, బెదిరిస్తున్నారు!

-మాల నారాయణ, ములిగిమ్ము గ్రామం, పీసీపల్లి మండలం

మా గ్రామంలో 273 సర్వే నెం.లో 40సెంట్లు పొలం మా నాన్న పేరుతో రిజిస్ట్రేషన్ అయి ఉంది. 2013లో మా నాన్న చనిపోయారు. ఆ పొలం మా అమ్మ పేరుపై ఎక్కించకుండా గ్రామ వైసీపీ నాయకులు మాల్యాద్రి, కొండారెడ్డి, మాధవ్ అనే ముగ్గురు అధికారులపై ఒత్తిడి చేస్తూ ఆన్‌లైన్ కాకుండా చేస్తున్నారు.ఆ 40సెంట్ల భూమిని వాళ్లు కబ్జాచేసి ఇళ్ళు కట్టుకుని,వాటర్ ప్లాంట్ కూడా పెట్టారు. ఆ పొలంతో మీకు సంబంధంలేదని బెదిరిస్తున్నారు. ఎమ్మార్వోకు ఫిర్యాదు చేస్తే వీఆర్వోను పంపగా..కొలతలు వేసి ఆ భూమి మాదేనని చెప్పారు. అయినా వారు మమ్మల్ని అ స్థలంలోకి దిగనీయడం లేదు. గ్రామ సర్పంచ్ భర్త తిరుపతయ్య, కొడుకులు శ్రీను, వెంకట్రావు ఊరిలో అరాచకం చేస్తున్నారు.

### వాటర్ ప్లాంట్‌ను ఆక్రమించి దోచుకుంటున్నారు!

-విశాలాక్షమ్మ, మాజీ సర్పంచ్, బొట్లగూడూరు, కనిగిరి మండలం

గతంలో గ్రామంలో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురికాగా, రూ.6 లక్షల సొంత నిధులతో బాగుచేయించి లీటర్ రూ.2కే 20 లీటర్ల తాగునీరు అందిచాము. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని సొంత వాటర్ ప్లాంట్ లాగా వాడుకుంటున్నారు. పంచాయతీకి చెందిన వాటర్ ప్లాంట్ ను ప్రజలకు తక్కువ ఖర్చుతో నీళ్లు ఇవ్వకుండా క్యాన్ రూ.15కు అమ్ముతూ గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారు.

### పొలాలకు వెళ్లేదారిని వైసిపినేతలు కబ్జాచేశారు!

- గుడె.శ్రీను, వెంకటేశ్వరపురం, కనిగిరి మండలం.

మా పొలాలకు వెళ్లేందుకు దారి ఉంది. రైతులు, గేదెలు, గొర్రెలు మేపుకునే వారు కూడా ఆ దారి గుండే వెళ్లాలి. అది 20 సెంట్ల వరకూ ఉంటుంది. కానీ నెల క్రితం దారిని వైసీపీ నేతలు కబ్జా చేశారు. ఇళ్లు కూడా కట్టారు. మా పొలాలకు వెళ్లనీయడం లేదని పోలీసులకు సమాచారం ఇస్తే ఊర్లోకి వచ్చి చూసి ఏమీచెప్పకుండా వెళ్ళారు. దారికి సంబంధించిన పట్టా కూడా నాన పేరుతోనే ఉంది. అయినా మా గ్రామ వైసీపీ నేతలు దౌర్జన్యానికి దిగుతున్నారు

### బిల్లులు ఆపేయడంతో అప్పులపాలయ్యాను!

- నరసయ్య, హనుమంతునిపాడు.

నేను టీడీపీ హయాంలో 2018-19 నడుమ హనుమంతునిపాడు నుండి కనిగిరి వరకు రోడ్ల మరమ్మతు పనులను రూ.14.5లక్షలతో చేపట్టా. తర్వాత ప్రభుత్వం మారింది. నాలుగేళ్లుగా నా బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. రెండేళ్ల క్రితం మంజూరైనా ఇవ్వలేదు. ఈఈ,ఎస్.ఈని అడిగితే మేము ఏమీ చేయలేమని చేతులెత్తేశారు. వడ్డీకి తెచ్చి పనులు చేసి అప్పులపాలయ్యాను. ఇప్పుడు కుటుంబాన్ని పోషించేందుకు కూడా ఇబ్బంది పడుతున్నాను.

### పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు!

- గోదురు శ్రీను, చేనేత కార్మికుడు, పీసీపల్లి

టీడీపీ హయాంలో నాకు చేనేత కార్మికుడి కింద పెన్షన్ మంజూరైంది. కానీ వైసీపీ వచ్చిన రెండు నెలలకే నాకు పెన్షన్ తొలగించారు. ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినా పెన్షన్ గురించి పట్టించుకోలేదు. నాలుగేళ్లుగా పెన్షన్ రాక పోవడంతో ఇబ్బంది పడుతున్నా.

క్రిష్టియన్‌ల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

170 99% హామీల అమలు అంటే ఇదేనా?




క్రిష్టియన్ మైనారిటీలు

❖ పాస్టర్లకు రూ. 5,000 తగ్గకుండా గౌరవ వేతనం ఇస్తాం.

నేడు
నాలుగేళ్ల నుండి గుర్తుకు రాని పాస్టర్ల గౌరవ వేతనం... ఎన్నికల ఏడాది కావడంతో కొందరు పాస్టర్లకే గౌరవ వేతనం చెల్లింపు

జగన్ పాలనలో క్రిష్టియన్‌ల ఆస్తులకు రక్షణ లేదు

# సైకోపాలన పోతేనే వలసల నివారణ సాధ్యం!

- పరిశ్రమల ఏర్పాటుతో ప్రకాశం యువతకు ఉద్యోగాలు
- వెలిగొండ పూర్తిచేసి, హార్టీకల్చర్ ను ప్రోత్సహిస్తాం
- ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ తో ఉద్యోగాలు భర్తీచేస్తాం
- పీజీ ఫీరీఎంబర్స్ మెంట్, విదేశీవిద్య మళ్లీ అమలుచేస్తాం
- కనిగిరి ప్రాంతంలో వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళిక
- వలసకార్మికులతో ముఖాముఖిలో యువనేత లోకేష్



కనిగిరి: కర్నూలు జిల్లా మంత్రాలయంలో చిన్న వ్యాన్ లో కూలీపనుల కోసం గుంటూరు, తెలంగాణ ప్రాంతాలకు వలసవెళ్తున్న కూలీల కష్టాలు నేరుగా చూసాను, చిన్న పిల్లలతో వారంతా పనులకోసం వలసబాట పట్టడం చూసి బాధపడ్డాను, సైకో పాలన పోతేనే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి ఉపాధి అవకాశాలు మెరుగై వలసల నివారణ జరుగుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గం పెద్దఅలవలపాడు క్యాంప్ సైట్ లో వలస కార్మికులు, గ్రామస్తులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కనిగిరిలో వలసలు ఆపడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం, సాగు, తాగు నీరు అందించి వలసలకు చెక్ పెడతాం. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటా... పరదాలు కట్టుకొని తిరగాలి అనే కోరిక నాకు లేదు. అభివృద్ధి, సంక్షేమం సైకిల్ కి రెండు చక్రాలు.

## వలసలను నివారించడమే లక్ష్యం!

కనిగిరిని సస్యశ్యామలం చేసి, వలసలను నివారించడమే నా లక్ష్యం. కనిగిరి నియోజకవర్గం లో వలసలు ఎక్కువ. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా కనిగిరి వాళ్లు ఉంటారు. నియోజకవర్గంలో 20 నుండి 30 శాతం మంది ప్రజలు పనుల కోసం ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాలకు వలస వెళ్లారు. ఫ్లోరైడ్ సమస్య వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తాం. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించాం. ప్రకాశం జిల్లా కి ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ ఇండస్ట్రీ తీసుకొస్తే జగన్ తరిమేశాడు. కియా, అమర్ రాజా లాంటి సంస్థలను కూడా జగన్ ప్రభుత్వం వేధించింది.

## వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి సాగు, తాగునీరు అందిస్తాం. ప్రకాశం జిల్లాకి పరిశ్రమలు, తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. హార్టీ కల్చర్ ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అరటి, మామిడి, ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, దానిమ్మ, బత్తాయిలో అనేక కొత్త రకాల మొక్కలు, అధిక దిగుబడి వచ్చే వెరైటీలు రీసెర్చ్ సెంటర్ ద్వారా అభివృద్ధి చేస్తాం. ఇన్ పుట్ సబ్సిడీ, సూక్ష్మ పోషకాలు, రైతు రథాలు, ఇతర యంత్రాలు గతం లో సబ్సిడీలు ఇచ్చే వాళ్ళం. ఇప్పుడు జగన్ అన్ని కార్యక్రమాలు రద్దు చేసాడు. అధికారంలోకి వచ్చాక యువతను వ్యవసాయం వైపు ప్రోత్సహించే విధం గా కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తాం.

## ప్రతిఏటా జాబ్ నోటిపికేషన్ ఇస్తాం!

జగన్ యువతకు అనేక హామీలు ఇచ్చి మోసం చేశాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 6,500 కానిస్టేబుల్ పోస్టులు, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాటతప్పాడు. పాదయాత్ర లో కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్న పద్మావతి నన్ను కలిసినప్పుడు నాకుఎంతో ఆనందంకలిగింది. గతంలో ఇంట్లో ఉండి ఇల్లలు చూసుకునే దాన్ని, ఇప్పుడు నాజీతం రూ.30వేలు అని చెప్పింది. ఆమె చెప్పిన మాటలు విని నేను ఎంతో ఆనం దపడ్డాను. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదలచేస్తాం. పెండింగ్ పోస్టులు అన్నిభర్తీ చేస్తాం. స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తాం. టిడిపి అధికారంలోకి ఉన్నప్పుడు 6లక్షల ఉద్యోగా లు వచ్చాయని వైసిపి ప్రభుత్వమే ప్రకటించింది.

## పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుచేస్తాం

విద్యా దీవెన, వసతి దీవెన చెత్త పథకాలు. ఈ కొత్తవిధానం వలన తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఫీజులు చెల్లిం చక కాలేజ్ యాజమాన్యం సర్టిఫికేట్లు ఇవ్వడంలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వన్టైం సెటి ల్మెంట్ చేసి సర్టిఫికేట్లు ఇప్పిస్తాం. పాత ఫీజు రీయిం బర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, పీజీఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథ కాలను మళ్ళీ ప్రారంభిస్తాం. జగన్ ఇద్దరు పిల్లలు విదేశాల్లో చదువుతున్నారు. కానీ ఆయన విదేశీ విద్యపథకం రద్దుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు విదేశాల్లో చదవకూడదా? టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ పాఠ్యాంశాలు పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం.

## జిల్లాల విభజనలో తప్పులను సరిచేస్తాం!

జిల్లాలను అశాస్త్రీయంగా విడదీశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన తప్పులు సరి దిద్ది అవసరమైన మేర యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. రాజకీయ కక్షలతో కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపడం కరక్ట్ కాదు. ప్రభుత్వం మారినప్పుడు బకాయిలు తీర్చమంటే పనులు చెయ్యడానికి ఎవ రూ ముందుకురారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ బకాయిలు అన్ని వడ్డీ తో సహా చెల్లిస్తాం. జగన్ ప్రభుత్వం చిరు వ్యాపారస్తులను వేధిస్తుంది. చెత్త పన్ను, బోర్డు పన్ను, కరెంట్ బిల్లు లు పెంచి వేధించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చిరు వ్యాపారస్తుల పై పెంచిన పన్నులు తగ్గిస్తాం. వేధింపులు లేకుండా చేస్తాం.

## ఇంఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి మాట్లాడుతూ...

ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక వలసలు ఎక్కువ అయ్యాయి. వలసల నివారణ కోసం టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం.

## వలసదారులు మాట్లాడుతూ...

జాబ్ క్యాలెండర్ అని జగన్ ప్రభుత్వం మోసం చేసింది. ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నాం. సాగు నీరు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నాం. సాగు, తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఫీజు రీయింబర్స్మెంట్ రాక ఇబ్బంది పడుతున్నాం. కనిగిరి లో సరైన స్కూల్స్, కాలేజీలు లేక ఇబ్బంది పడుతున్నాం. బత్తాయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నాం, రైతులను ఆదుకోవాలి. జగన్ పాలన లో కాంట్రాక్టులు చేసిన వారికి బిల్లులు ఇవ్వక పోవడంతో దెబ్బతిన్నాం. ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నాం. చిరు వ్యాపారస్తులను జగన్ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెడుతున్నారు.









# రోడ్డు నిర్మించాలి: గుదేవారిపాలెం గ్రామస్తులు

గత ప్రభుత్వం మా గ్రామంలో కనిగిరి-కందుకూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి రూ.193.98 లక్షల అంచనాతో బి.టి రోడ్డు మంజూరుచేసింది. గత నాలుగేళ్లుగా ఈరోడ్డు నిర్మాణం చేపట్టక పోవడంతో వర్షాకాలం చిన్నపాటి జల్లుకే రోడ్డుబురదగా మారి ఇబ్బందిగా ఉంది.గ్రామంలో తాగు నీటికి ఇబ్బందిగా ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.



### గ్రామీణ రోడ్లన్నింటినీ పునర్నిర్మిస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. గత నాలుగేళ్లుగా కాంట్రాక్టర్లకు రూ.1.30లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. జగన్ మొఖం చూసి కాంట్రాక్టర్లు ఎక్కడా తట్టమట్టి పోయడానికి కూడా ముందుకు రావడంలేదు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణరోడ్లన్నింటినీ పునర్నిర్మిస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తాం.

### సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పనులు పూర్తిచేయాలి: అజీస్ పురం గ్రామస్తులు

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అజీస్ పురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో దాదాపు 800 కుటుంబాలు నివసిస్తున్నాయి. అనేక సంవత్సరాలుగా మా గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. తాగునీటిలో ఫ్లోరైడ్ అత్యధికంగా ఉండడంతో కిడ్నీ సమస్యలతో సతమతమవుతున్నాం. వర్షం పడితే తప్ప పంటలకు నీరు అందే పరిస్థితి లేదు.టీడీపీ పాలనలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు మంజూరుచేశారు. నేటికీ నిర్మాణం జరగలేదు.మీరు అధికారంలోకి వచ్చాక సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు పనులు పూర్తిచేయాలి.

### తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చెక్ పెడతాం

లీటరు వెయ్యిరూపాయల విలువైన నీళ్లు తాగే ముఖ్యమంత్రికి సామాన్య ప్రజల కష్టాలెలా తెలుస్తాయి? రాష్ట్రంలో గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీళ్లవ్వలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది.జగన్ అండ్ కో కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజా సమస్యలపై ఎటువంటి శ్రద్ధా లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మిస్తాం.వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చెక్ పెడతాం.





# జీవితాలు వలస బతుకులుగా మారాయి: పిసి పల్లి మండల ప్రజలు

కనిగిరి నియోజకవర్గం పెదచెర్లోపల్లి మండల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా మండలం ఎన్నోతరాలుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువుపీడిత ప్రాంతంగా ఉంది. దీంతో మా మండలం నుంచి ఎక్కువ మంది వలసలువెళ్లి ఇతర ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారు.సాగు, తాగునీరు లేక మా జీవితాలు వలసబతుకులుగా మారాయి. మీరు అధికారంలోకి వచ్చాక పెదచెర్లోపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి సాగు, తాగునీరు అందించాలి. మా ప్రాంతప్రజలు పనుల కోసం వలసలు వెళ్లకుండా పెండింగ్‌లో ఉన్న నిమ్జ్‌ను ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నందున కిడ్నీవ్యాధుల బారిన పడుతున్నాము,మాకు సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి.

### పరిశ్రమలను రప్పించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

విధ్వంసక పాలకుడు జగన్మోహన్‌రెడ్డికి కూల్చడమే తప్ప అభివృద్ధి తెలియదు.కమీషన్ల కోసం జగన్ అండ్ కో వేలాదిమందికి ఉపాధి కల్పించే అవకాశాలున్న అమర్ రాజా, జాకీ, లులూ వంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక రూ.10లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి.చంద్రబాబునాయుడు అభివృద్ధికి బ్రాండ్ అయితే, జగన్ జైలుకు బ్రాండ్. గత టిడిపి ప్రభుత్వంలో 40వేల పరిశ్రమల ఏర్పాటుద్వారా 6లక్షలమందికి ఉపాధి కల్పించాం. పశ్చిమ ప్రకాశంలో వలసల నివారణకు గత ప్రభుత్వ హయాంలో నేషనల్ ఇన్వెస్టిమెంట్ అండ్ మ్యానుఫ్యాక్షనింగ్ జోన్(నిమ్జ్) ఏర్పాటు చేయాలని నిర్ణయించి, పిసి పల్లి,పామూరు భూసేకరణ కూడా పూర్తిచేస్తే, జగన్ ప్రభుత్వం ఆ పనులను నిలిపివేసింది. టీడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకపశ్చిమ ప్రకాశంలో పరిశ్రమలను రప్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వలసలను నివారిస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.





రాష్ట్రీయం

చైతన్యరథం









కనిగిరి నియోజకవర్గంలో
యువగళం పాదయాత్ర 159వ రోజు
అడుగడుగునా యువనేతను సత్కరించి,
నినాదాలతో హోరెత్తించారు.












చైతన్యరథం

# 'కోడ్'పై ముస్లింలకు అండగా ఉంటాం



అమరావతి: ముస్లింవర్గ మనోభావాలకు వ్యతిరేకంగా టీడీపీ ఎప్పుడూ పనిచేయదని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)పై ముస్లిం వర్గం నుంచి వచ్చిన సూచనలపై అధ్యయనం చేసి, అండగా నిలుస్తామన్నారు. ముస్లింవర్గ సంక్షేమం, అభివృద్ధికి, ముస్లిం మత విశ్వాసాలకు టీడీపీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, వాటికి కట్టుబడి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతా లకు చెందిన ముస్లిం మత పెద్దలు, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు, పార్టీ మైనారిటీ నాయకులు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిని కలిసి యూనిఫాం సివిల్ కోడ్ చట్టంపై తమ అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలిపారు. యూసీసీ వల్ల కేవలం ముస్లిం వర్గానికే నష్టం అనే వాదన తప్పని నేతలు వివరించారు. యూసీసీ వల్ల కలిగే నష్టాలు, తలెత్తే సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. మత స్వేచ్ఛకు అడ్డుపడే ఈ చట్టానికి మద్దతు ఇవ్వవద్దని చంద్రబాబుని ముస్లిం పెద్దలు, ప్రతినిధులు కోరారు. ముస్లిం మత పెద్దల అభిప్రాయాలు పూర్తిగా విన్న తరువాత చంద్రబాబు వారిని ఉద్దేశించి మాట్లాడారు. ముస్లిం పెద్దలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. ఇస్లామియా నూతన సంవత్సరంలో మొదటి రోజు ముస్లిం సోదరులను కలుసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులకు ఇస్లామియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూనిఫాం సివిల్ కోడ్‌పై ముస్లిం వర్గ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఈ సమావేశం ద్వారా తెలుసుకున్నానని చంద్రబాబునాయుడు చెప్పారు. బిల్లు విషయంలో మైనారిటీ వర్గ అభిప్రాయాలను టీడీపీ గౌరవిస్తుందని తెలిపారు. ఈ బిల్లు విషయంలో మీతోనే ఉంటాం.. అన్ని విధాలా తోడుగా ఉంటాం అని చంద్రబాబునాయుడు ప్రకటించారు. అందరి మనోభావాలు కాపాడుకుందామన్నారు. మహిళలకు ఆస్తిలో మూడో వంతు వాటా ఇవ్వాలని పవిత్ర ఖురాన్‌లో నాడే పొందుపరచబడిందన్నారు. టీడీపీ ఆవిర్భావం తరువాత ఎన్టీఆర్ నాడు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చట్టం చేశారన్నారు. మహిళల హక్కుల విషయంలో టీడీపీ మొదటి నుంచి ఆ వర్గానికి అండగా ఉందన్నారు.

## తెలుగుదేశంతోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి

తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత ముస్లిం వర్గ అభివృద్ధికి చేసిన నిర్ణయాలు, తీసుకువచ్చిన పథకాలను ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉర్దూను రెండో అధికార భాషగా చేసిన పార్టీ టీడీపీ అని చెప్పారు. లౌకికపార్టీ అయిన తెలుగుదేశం మత సామరస్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. నేడు హైదరాబాద్ ప్రశాంతంగా ఉందంటే దానికి కారణం నాడు తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని చెప్పారు. మనుషులు అంతా ఒకటే.... మతాలను గౌరవించాలి.. ద్వేషించకూడదు అని చెప్పిన పార్టీ తెలుగు దేశం పార్టీ అన్నారు. నాడు ముస్లిం సోదరులు హజ్ యాత్రకు పోవాలి అంటే ముంబాయి వెళ్లాల్సి వచ్చేదని... హైదరాబాద్‌లో హజ్ హౌస్ కట్టి వారికి ప్రయాణ కష్టాలు లేకుండా చేశాం అని గుర్తు చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ల విషయంలో సమస్య వస్తే... ముందుండి దాని పరిరక్షించిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ఇమామ్‌లకు, మౌజంలకు గౌరవ వేతనం ఇచ్చామని... అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశామని అన్నారు. ఎప్పుడూ మైనారిటీల మనోభావాలను గౌరవించే టీడీపీ నిర్ణయాలు తీసుకుందన్నారు. టీడీపీ హయాంలో ఆటోనగర్‌లు కట్టాం, దుఖాన్ మకాన్, రంజాన్ తోఫా ఇచ్చాం అన్నారు. సంక్రాంతి కానుక ముస్లింలకు కూడా ఇచ్చి....అందరూ కలిసి ఉండాలని నాడు కార్యక్రమాలు నిర్వహించాం అని చెప్పారు. ముస్లింలకు ప్రత్యేకంగా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతి మైనారిటీ విద్యార్థి చదువుకోవాల్సిన అవసరం ఉందని.... అందుకే విదేశీ విద్య లాంటి కార్యక్రమాలు ప్రారంభించాం అన్నారు. ఎన్‌డీఏతో పొత్తులో ఉన్న సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ మత సామరస్యం కోసం ఎలా పనిచేసిందో సమాజం చూసిందన్నారు. రాజకీయాల్లో ముస్లింలు ఎక్కువగా రాణించాల్సిన అసవరం ఉందని... పబ్లిక్ పాలసీలు తయారుచేసే రాజకీయాల్లోకి ముస్లిం వర్గం రావాలి అన్నారు. నంద్యాలలో వేధింపులతో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య ఘటన నాడు తనను ఎంతో బాధించిందని చంద్రబాబునాయుడు అన్నారు. వక్ఫ్ బోర్డుఆస్తులు రక్షించింది తెలుగుదేశమేనని అన్నారు. పేదలు లేని సమాజం కోసం పీ-4 అనే విధానాన్ని తాను ప్రతిపాదించినట్లు తెలిపారు. ముస్లిం వర్గంలో ఉన్న పేదరికాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అహ్లె సున్నత్ జమాత్, మశాఇక్ బోర్డ్, జమీయత్ ఏ ఉలేమా ఏ హింద్, జమాత్ ఏ ఇస్లామి హింద్, జమియాత్ అహ్లె హదీస్ సంస్థల ప్రతినిధులు, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ, టీడీపీ మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శాసనమండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యేలు జలీల్ ఖాన్,అక్తార్ చాంద్ బాషా, షాజహాన్ బాషా, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్, రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## జగన్‌ను నమ్మే పరిస్థితిలో ముస్లింలు లేరు: షరీఫ్

మతపరమైన విశ్వాసాలకు అండగా ఉంటామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడితో సమావేశమైన తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌ను నమ్మే పరిస్థితిలో ముస్లింలు లేరన్నారు. ఆర్టికల్ 370 రద్దు సహా పలు ముస్లిం వ్యతిరేక చట్టాలను గతంలో జగన్ సమర్థించారన్నారు.

## ముస్లింల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటామన్నారు

యూసీసీ దేశ సంస్కృతికి విరుద్ధమని చంద్రబాబుకు వివరించామని టీడీపీ మైనారిటీ నాయకుడు ముఫ్తీ మహ్మద్ చెప్పారు. ముస్లింలకు విరుద్ధంగా టీడీపీ నిర్ణయం ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. ముస్లింల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటామన్నారు.



# బాధితులపైనే ఎదురు కేసులా?

- నరసరావుపేటలో దాడి చేసిందెవరో ప్రజలందరికీ తెలుసు
- ఎమ్మెల్యే ఆగడాలు డీజీపీకి కనిపించడం లేదా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి (చైతన్యరథం):** దాడి చేసిన వైసీపీ ఎమ్మెల్యేని వదిలేసి బాధితులపై హత్యా యత్నం కేసులు పెట్టడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరు అప్రజాస్వామికమని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. అభివృద్ధికి మారుపేరైన నరసరావుపేటను అరాచకాలకు అడ్డాగా మార్చారు. పట్టపగలే దాడులు, విధ్వంసాలతో బీభత్సం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా బాధితులైన డాక్టర్ అరవింద్ బాబు, టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం వైసీపీ దిగజారుడు చర్యలకు నిదర్శనం. డీజీపీ దృష్టిలో బాధితులే నిందితులా? పోలీసు వ్యవస్థను వైసీపీ నేతల జేబు సంస్థగా వాడుకుంటున్నారు. కళ్లు మూసుకుని విధులు నిర్వహిస్తున్నారా? రౌడీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవడానికి పోలీసులు ఎందుకు వెనకాడుతున్నారు. రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలకు ఈ ఘటన అద్దం పడుతోంది. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆధ్వర్యంలో వందల మంది రౌడీ మూకలు టీడీపీ నేతల ఇళ్లపై దాడులకు దిగడం వాస్తవం కాదా? ఎవరి ఇళ్లపై ఎవరు దాడి చేశారో, ఎవరిని ఎవరు హత్య చేయదలిచారో కూడా తెలియని దుస్థితిలో పోలీసులు ఉన్నారా? అధికార పార్టీ నాయకులు ఏం చెబితే అది చేయడం తప్ప.. చట్టాన్ని కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. నాలుగేళ్లుగా దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని రక్తసిక్తం చేసిన అధికార పార్టీ నేతలకు పోలీసులు అండగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. తక్షణమే నరసరావుపేట ఘటనలో అసలు నిందితులపై చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# సీమ సస్యశ్యామలమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశం

## ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న తెలుగుయువత నాయకులు

**రాయలసీమ (చైతన్యరథం):** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు, విద్య, ఉపాధి రంగాల్లో యువతకు ప్రాధాన్యం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ రూపొందించిన మిషన్ రాయలసీమపై ఇంటింటా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలుగుయువత నాయకులు పేర్కొన్నారు. రాయలసీమను సీఎం జగన్ విస్మరించారని, కనీసం ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదన్నారు. ఉక్కు పరిశ్రమకు మూడుసార్లు శంకుస్థాపన చేశారు తప్ప ఇటుక కూడా పేర్చలేదని ఆరోపించారు. నారాలోకేశ్ యువగళం పాదయాత్రలో రాయలసీమ ప్రజల కోరికను తీర్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని చెప్పారు. ఈ మేరకు మూడో రోజు సీమలోని పలు జిల్లాల్లో తెలుగుయువత నేతలు మిషన్ రాయలసీమ డిక్లరేషన్ పై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశాల మేరకు బుక్కపట్నం పట్టణంలో డిగ్రీ కళాశాల, బస్టాండ్, టీకొట్టు, తేరు బజార్, కాయగుర్ల అంగళ్ళు, కిరాణా షాపుల్లో యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌పై తెలుగు యువత నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, హిందూపురం పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, బళ్ళారి సుధాకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు వైపీ.మురళీ, బొల్లె సుధీర్, టైలర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలోని గుండప్ప విధి, మిస్టర్ కేఫ్ తదితర ప్రాంతాల్లో డిక్లరషన్ ముఖ్య ఉద్దేశాన్ని తెలుగుయువత కార్యదర్శి పులగూర్ల విరుపాక్షి తదితరులు ప్రజలకు వివరించారు. నగరి నియోజకవర్గం నింద్ర మండల కేంద్రంలో మిషన్ రాయలసీమ కార్యక్రమంపై తెలుగు యువత నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. మిషన్ రాయలసీమ ప్రచారంలో భాగంగా పుట్టపర్తి తెలుయువత నేతలు అమడుగూరు మండలం ఆమడగూరు జూనియర్ కళాశాల నందు తెలుగుయువత అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన కరపత్రాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మినీ మేనిఫెస్టోను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి మీసేవ సుధాకర్, ఆమడుగూరు మండల తెలుగు యువత అధ్యక్షులు కృష్ణారెడ్డి, నియోజకవర్గ నాయకులు టైలర్ రామాంజి, పార్లమెంట్ తెలుగు యువత నాయకులు దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిషన్ రాయలసీమ డిక్లరేషన్ కార్యక్రమంలో భాగంగా తెలుగుయువత నాయకులు రాప్తాడులో ప్రచారం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మద్దినేని కృష్ణ ఆధ్వర్యంలో... రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని శ్రీకృష్ణ దేవారాయ విశ్వవిద్యాలయం మరియు ఇటుకలపల్లి పంచాయితీ జన సమూహ ప్రాంతాలైన శ్రీకృష్ణ దేవారాయ విశ్వవిద్యాలయం, టీస్టాల్, టిఫిన్సెంటర్, మొబైల్సెంటర్, సూపర్మార్కెట్‌ల వద్ద ప్రజలతో మమేకమై డిక్లరేషన్ కరప్రతాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ తెలుగుయువత నాయకులు వేలూరు నవీన్, రూరల్ మండల తెలుగుయువత అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శి మురళీ, తెలుగుయువత నాయకులు నారాయస్వామి, గోవర్ధన్, సూర్యనారాయణ, టీఎన్ ఎస్ ఎఫ్ నాయకులు బండారు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరులో తెలుగుయువత నేతల కరప్రతాల పంపిణీ**

పలమనేరు నియోజకవర్గంలో మిషన్ రాయలసీమ కార్యక్రమంపై తెలుగుయువత నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. తిరుపతి నియోజకవర్గంలో మిషన్ రాయలసీమ కార్యక్రమంపై తెలుగుయువత నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. చిత్తూర్ నియోజకవర్గంలో పీవీకేఎన్ కాలేజీలో మిషన్ రాయలసీమ కార్యక్రమంపై టీడీపీ నేతలు కరప్రతాలు పంపిణీ చేశారు.

**కర్నూలులో డిక్లరేషన్ పై ప్రచారం**

కర్నూలు జిల్లా పార్లమెంట్‌లో ఆలూరు నియోజవర్గం దేవనకొండ మండలం దేవనకొండ గ్రామంలో ఇన్‌ఛార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు తెలుగు అధ్యక్షుడు పి. రాజాసాహెబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిసరాలలో మిషన్ రాయలసీమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పి.ఖాసిం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, తలమారి సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు పి.మలకన్నా, డీలర్ బండ్లయ్య, రాజగోపాల్ గౌడ్, నాగేశ్వరరావు, బేల్దారు సుభాన్, కుంకునూరు రామాంజనేయులు, ఐటీడిపి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






చైతన్యరథం

# ఉత్సవ విగ్రహాలుగా 31మంది వైసీపీ ఎంపీలు!

కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రయోజనాలు దెబ్బతీస్తూ, రాష్ట్ర హక్కులు హరిస్తున్నా రాష్ట్రం నుండి 31మంది వైసీపీ ఎంపీలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయ్యారు తప్ప రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు విభజన హామీలు అమలుకోసం,ప్రత్యేక హెూదా కోసం మా ఎంపీలు రాజీనామా చేస్తారు అని బెదిరించిన జగన్ రెడ్డి, నేడు విభజన హామిలు అమలుకోసం, ప్రత్యేక హెూదాకోసం తన ఎంపీలతో ఇప్పుడు ఎందుకు రాజీనామా చేయించడం లేదు? 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి తీరుతామంటూ వూరు, వాడా ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి కేంద్రం మెడలు వంచకుండా ప్రధాని కనపడితే కాళ్ళపై ఎందుకు పడుతున్నారు? మీకు ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి ఇప్పుడు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అక్కరలేదా? రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అనేక హామీలను కూడా కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించడంలేదు. ప్రత్యేక హెూదా, వెనుకబడ్డ జిల్లాల ప్యాకేజీ,రైల్వే జోన్ ఊసే లేదు. కేంద్ర విద్యాసంస్థలకు గతేడాది కేటాయించిన నిధులకు కోతపెట్టారు. ఆర్థిక సంఘం నిర్దేశించిన ప్రకారం రాష్ట్రానికి నిధులు ఐదిలీలలోను భారీ కోతలు పెట్టారు. మొత్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రయోజ నాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోక పోయినా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల ఇంత వివక్షత చుపిస్తూ ద్రోహం చేసినా 22 మంది పార్లమెంట్ సభ్యులు, 9మంది రాజ్యసభ సభ్యులు మొత్తం 31మంది ఎంపీలు, వుండి కూడా పార్లమెంట్, రాజ్యసభలో కనీసం నోరు విప్పలేదంటే. రాష్ట్రం నుండి 31మంది వైసీపీ ఎంపీలు వుండి ఏం ఉద్ధరించారని, వీరిని ఎంపీలుగా పంపిన ప్రజలు విశ్లేషించుకోవాలి. పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలు, రాష్ట్ర సమస్యలపై పోరాడి సాధిస్తారని ప్రజలు ఆశించారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమి ఇవ్వక పోయినా తమ అధినేత జగన్ పై వున్న కేసుల కోసం రాజీపడి రాష్ట్ర ప్రయోజనాలు ఒక్కొక్కటి తాకట్టు పెట్టారు. రాష్ట్రానికి రావాల్సినవి ఏమి ఇవ్వక పోయినా వైసిపి ఎంపీలు పార్లమెంట్‌లో అడిగి ఎరుగరు. ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపో య్యారు. ఆంధ్రప్రదేశ్ నుండి వైసీపీకి చెందిన 31మంది ఎంపీలు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారు. పోలవరం రాష్ట్రానికి చాలా కీలకమైన భారీ నీటి ప్రాజెక్టు.ఈ ప్రాజెక్టు పూర్తిచేయడానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు భరించాలి. 2023-24బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కానీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందటానికి కర్ణాటకలోని అప్పర్ భద్ర నీటి ప్రాజెక్టుకు మాత్రం బడ్జెట్‌లో ఏకంగా రూ.5300 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తుంగభద్ర దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతానికి ప్రమాదం ఏర్పడు తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా ఎంపీలు కానీ, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కానీ నోరు విప్పటం లేదంటే వీరు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి ఉన్నారో, రాజకీయ ప్రయోజనాలు కాపాడుకోవడానికి వున్నారో ప్రజలే అర్థం చేసుకోవాలి. పోలవరం ప్రాజెక్టు పూర్తికావాలంటే ఇంకా రూ.35 వేల కోట్లు అవసరం కానుంది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని,వంద శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ పదేళ్లు కావస్తున్నా ప్రాజెక్టు పూర్తికి అవసరమైన నిధులను ఇవ్వకుండా కేంద్రంలోని మోడీ సర్కార్ మడత పేచీలు పెడుతున్నది. నిర్వాసితుల పునరావాసం తమ బాధ్యత కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం బుకాయిస్తున్నా 31 మంది ఎంపీలు నోరు మెదపకుండా ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయ్యారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు దాటినా ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీ కరణ చట్టంలో పేర్కొన్నవిశాఖ రైల్వే జోన్, జాతీయ ప్రాజెక్టు,కడప ఉక్కు పరిశ్రమ, వెనుక బడిన జిల్లాలకు బుధేల్ ఖండ్ తరహా ప్యాకేజీ వంటి అంశాలను పార్లమెంటే ఆమోదించింది.తర్వాత అదే చట్టాన్ని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం దాపచుట్టింది. ఇచ్చిన హామీలు ఏది కూడా అమలు కాలేదు. బిజెపి రాష్ట్రానికి తలపెట్టిన మరో అతి పెద్ద ద్రోహం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ. రాష్ట్రానికే మణిహారం అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా అమ్మెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం నయవంచనకు పరాకాష్ట.మన హక్కుగా చెప్పుకొనే విశాఖ ఉక్కును ముక్కలు, ముక్కలు చేసి తెగనమ్మడానికి కేంద్రం శరవేగంతో ముందుకు పోతున్నా 31మంది ఎంపీలు మాట్లాడటం లేదు. గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ మినహా మరే విద్యా సంస్థకు కేటాయించలేదు. వాటికి కూడా అరకొర నిధులే విదిలించారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటీ, ఐఐటీ, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు.రాష్ట్రంలోని విశాఖ, విజయవాడ మెట్రోరైళ్ల నిర్మాణానికి ఎలాంటి కేటాయింపులు లేవు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ, విజయవాడ మెట్రోరైళ్ల నిర్మాణం కేంద్రం దయాదాక్షిణ్యమేమీ కాదు. రాష్ట్రం హక్కు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన చట్టబద్ధ హామీలు యిచ్చి పదేళ్ళు అవుతున్నా ఇవి అచరణకు నోచుకోవడంలేదు. రాష్ట్రంలో రైల్వేలైన్లు అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. కొన్నిరైల్వే లైన్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలు లేవు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుపై కూడా ఎలాంటి ప్రస్తావన లేదు. కనీసం నిధులు కూడా కేటాయించలేదు. జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక డీపీఆర్ మూడేళ్ళ క్రితమే రూపొందించినా ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ రద్దు చేసింది. కొత్త జోన్ రాకపోగా ఉన్న డివిజన్ కోల్పోవాల్సి వచ్చింది అయినా ఎంపీలు, ముఖ్యమంత్రి కేంద్ర నిరంకుశ నిర్ణయంపై మాట్లాడలేదు. గత తొమ్మిదేళ్ళుగా ఎదురు చూస్తున్న కడప స్టీల్‌ప్లాంట్, దుగ్గరాజుపట్నం పోర్టుల నిర్మాణాలకు ఈ బడ్జెట్‌లో కూడా మొండి చెయ్యి చూపినా అధికార పార్టీ ఎంపీలు కానీ,ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కానీ తీవ్రంగా వ్యతిరేకించిన దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏదో ఒక పేరుతొ నాలుగున్నరేళ్లుగా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రధానిని,కేంద్ర మంత్రులను కలుస్తున్నారు తప్ప సాధించిన ఫలితం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విభజన హామీలుపై వినతిపత్రాలు సమర్పిస్తూ జగన్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు విడుదల చేస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో జగన్ దాదాపు 25 సార్లు ఢిల్లీ వెళ్లారు.వెళ్లిన ప్రతిసారి అవే అభ్యర్ధనలతో తేదీలు మార్చి అవే ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఏమి సాధిస్తున్నారని ప్రజలు, రాజకీయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ శున్య హస్తాలతో తిరిగి రావడం తప్ప ఏరోజూ కూడా తాను రాష్ట్రానికి ఈ హామీ సాధించుకొచ్చానని జగన్ గర్వంగా చెప్పుకొనే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వచేస్తున్న మోసాన్ని ఎండగట్టకుండా, నిలదీయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన కేసుల కోసం కేంద్ర పెద్దలకు సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హెూదాతో రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు వస్తాయని ఊదరగొట్టిన జగన్ రెడ్డి నేడు ప్రత్యేక హెూదా పై కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదు? ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళేది విభజన హామీలు అమలుకోసం అని చెబుతారు.కానీ మొరపెట్టుకొనేది ఇతర అంశాలు అని ప్రజలు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదనపు అప్పులు తెచ్చుకోవడానికి అనుమతి కోసం, తన సీబీఐ,ఈడీ,బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులును సర్దుబాటు చేసుకునేందుకే ప్రధాని మోదీతో, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో సమావేశమవుతున్నారన్న చర్చకూడా జరుగుతోంది. జగన్ కేసులు నుండి బయట పడాలి అంటే కేంద్ర పెద్దలు చల్లని చూపు అవసరం. అందుకే జగన్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, కేసులకోసం 31 మంది ఎంపీలను కేంద్రానికి తాకట్టు పెట్టారు. మోడీ ప్రభుత్వ దన్నుతో లాభాల్లో వున్న గంగవరం పోర్టును కారు చౌకగా అదానీ, అంబానీలకు, గనులు, ఇతర సహజ వనరులను కట్టబెట్టారు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకించకుండా జగన్ ప్రభుత్వం ఇదే విధంగా సాగిలా పడితే రాష్ట్ర భవిష్యత్తు ఎం కావాలి?పార్లమెంట్ సాక్షిగా ఏపీ కి అన్యాయం జరిగిందని అంగీకరిస్తూనే రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు కమలనాథులు. ఇచ్చిన హామీలు అమలు చెయ్యక పోవడం ప్రజాద్రోహం కాదా? రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బీజెపి కుట్రలను, కేంద్రాన్ని నిలదీసి రాష్ట్ర ప్రయో జనాలను కాపాడలేకపోయిన 31మంది ఎంపీలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయ్యారు. కావునా ఇటువంటి ఎంపీలను గెలిపించడం వలన తమకు, రాష్ట్రానికి ఒరిగిన ప్రయోజనం ఏమిటో ప్రజలే తెలుసుకొని ఇటువంటి ఉత్సవ విగ్రహాలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం వున్నది.

## అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలి

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీడీపీ మహిళా నేత మూల్పూరి సాయి కల్యాణి -**



గన్నవరం (చైతన్యరథం): గత నెలలో బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం రాజోలు పంచాయతీలోని ఉప్పలవారిపాలెంలో తన సోదరిని వేధిస్తున్నారని మందలించినందుకు పదో తరగతి చదువుతున్న ఉప్పల అమర్నాథ్ గౌడ్‌ని కాళ్లు, చేతులు కట్టేసి పెట్రోల్ పోసి వైసీపీ మూకలు నిప్పంటించిన ఘటనలో బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇంత వరకు ఆ బాలుడి కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం న్యాయం చేయకపోగా నిందితులను అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బాపులపాడు మండల టీడీపీ అధ్వర్యంలో అమర్నాథ్ గౌడ్‌కు నివాళులర్పించిన టీడీపీ నేతలు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# విద్యారంగంలో జగన్ సాధించింది శూన్యం

## వసతులు, ఉపాధ్యాయులు లేని పాఠశాలలు.. అధ్యాపకులు, విద్యార్థులు లేని కళాశాలలు తప్ప ఏమున్నది గొప్ప?

- 7.50లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వపాఠశాలలకు ఎందుకు గుడ్ బై చెప్పారో చెప్పాలి
- సొంత నియోజకవర్గంలోని వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక్క విద్యార్థి కూడా ఎందుకు ఉత్తీర్ణత సాధించలేదో ముఖ్యమంత్రి చెప్పాలి
- విద్యాశాఖపై మంత్రి బొత్స అనాసక్తితో ఉన్నారు
- విజయనగరం జిల్లా 'పది' ఫలితాల్లో వెనుకంజలో నిలవడమే అందుకు నిదర్శనం.
- టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి విమర్శ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవిద్యావ్యవస్థను అథమస్థాయికి చేర్చిన ముఖ్యమంత్రి, నాడు-నేడు, అమ్మఒడితో విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి విమర్శించారు.

ఈ విద్యా సంవత్సరంలో 7.50 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు గుడ్ బై చెప్పి, ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లడంపై జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించకపోవడం, విద్యాప్రమాణాలు పెంచే దిశగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైంది. విద్యార్థినీ, విద్యార్థులకు సరైన సమయంలో ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. బోధనేతర అంశాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు పనిభారం పెంచడం కూడా రాష్ట్ర విద్యావ్యవస్థ దిగజారడానికి ప్రధాన కారణం. 7.50 లక్షల విద్యార్థులు సర్కారు బడులకు స్వస్తి చెప్పడమేనా ముఖ్య మంత్రి విద్యారంగంలో సాధించిన ప్రగతి? ఎన్నికలకు ముందు ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా చేస్తానన్న జగన్, నేటికి 9,600లకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండటంపై ఏం సమాధానం చెబుతారని రామ్‌గోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

### జాతీయ విద్యా విధానంపేరుతో ప్రాథమిక విద్యను సర్వనాశనం చేశారు

జాతీయ విద్యావిధానం పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రాథమిక విద్యను సర్వనాశనం చేశారు. 117 జీవోద్వారా ప్రాథమిక విద్యకు పాతరేశారు. 4,234 ప్రాథమికపాఠశాలల్ని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన జగన్ నిర్ణయంతో లక్షలాది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఇంటింటికీ రేషన్ బియ్యం, పింఛన్లు ఇస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ప్రతి విద్యార్థికి విద్యను అందుబాటులో ఉంచాలనే నిబంధనను విస్మరించడం బాధాకరం. వసతి దీవెన, విద్యాదీవెన సొమ్ము చెల్లింపులో కూడా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. అలానే ప్రభుత్వపాఠశాలల్లో చదువుతూ, వసతిగృహాల్లో ఉండే పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థుల డైట్ ఛార్జీలకు కూడా జగన్ ప్రభుత్వం కోతపెట్టింది. టీడీపీ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.19వేల వరకు డైట్ ఛార్జీలు చెల్లిస్తే, జగన్మోహన్ రెడ్డి ఆ మొత్తాన్ని రూ.10, రూ.12వేలకే పరిమితం చేశారు. పదోతరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమప్రతిభ కనబరిచిన వారికి తానే పురస్కారాలు ఇస్తున్నట్టు జగన్ డబ్బాలు కొట్టుకుంటున్నారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఏ.పీ.జే.అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారాల పేరుతో విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందించారు. జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లపాలనలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ దిగజారిందని కేంద్రప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్స్ వర్క్‌లో ఏపీ దేశంలోనే అట్టడుగు స్థానంలో నిలిచింది. 2019వరకు టీడీపీ ప్రభుత్వం పీజీ విద్యార్థులకు ఫీజురీయింబర్స్ మెంట్ అందించింది. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఉన్నత చదువులు చదివేవారికి ఫీజు రీయింబర్స్ మెంట్ ఎత్తేశారు. దానిప్రభావంతో ఇంటర్, డిగ్రీతో చదువుకు స్వస్తిచెప్పే వారి సంఖ్య పెరిగింది. పదోతరగతి ఫలితాల్లో విజయనగరం జిల్లా అట్టడుగు స్థానంలో ఎందుకు నిలిచిందో విద్యాశాఖమంత్రి బొత్స సమాధానం చెప్పాలని రామ్‌గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

డిగ్రీ కళాశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులతో 3 లక్షలమంది విద్యార్థులు నష్టపోయారు.

రాష్ట్రంలో దాదాపు 1100డిగ్రీ కళాశాలల్లో ఫీజు రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం అవకతవకలకు పాల్పడింది. వైసీపీ నేతలకు, ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారికి చెందిన కళాశాలల్లో ఒకరకమైన ఫీజులు, ఇతర కాలేజీల్లో మరోరకంగా ఫీజు నిర్ణయించడంతో దాదాపు 3లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్రంలోని అన్ని వి శ్వవిద్యాలయాల్లో దాదాపు 700వరకు ఖాళీలున్నాయి. సరైన అధ్యాపకులు లేకపోవడంతో విశ్వ విద్యాలయాల్లో విద్యాభ్యాసానికి విద్యార్థులు ఆసక్తి చూపడంలేదు. కస్తూర్బా విద్యాలయాలు, గురుకుల పాఠశాలల్లో సరైన ఉపాధ్యాయులు లేకుండాపోయారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల స్థానంలో సరైన విద్యార్హతలు లేనివారు పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకమవుతోందని రామ్‌గోపాల్ రెడ్డి అన్నారు.

### నాడు-నేడు పేరుతో నాసిరకంగా పనులు

ప్రభుత్వపాఠశాలల్ని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రికి, అరకులోయ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల దుస్థితి కనిపించడంలేదా అని ప్రశ్నిస్తున్నాం. బడుగు, బలహీనవర్గాల బాలికలు విద్యనభ్యసించే డిగ్రీకళాశాల భవనం పెచ్చులూడిపోతుంటే, ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రికి కనిపించ లేదా? నాడు-నేడు పథకం కింద దాదాపు రూ.16వేలకోట్లతో నాసిరంగా పనులు చేయబట్టే, రాష్ట్రంలోని అనేక పాఠశాలలు, కళాశాలల్లో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. పులివెందుల నియోజకవర్గంలోని వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఒక్క విద్యార్థి కూడా ఎందుకు ఉత్తీర్ణత సాధించలేదో జగన్మోహన్ రెడ్డే సమాధానం చెప్పాలి. సొంత నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలల్ని పట్టించుకోని ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యారంగాన్ని ఉద్ధరించానని చెప్పడం సిగ్గుచేటు. విద్యారంగ అభివృద్ధిలో జగన్ మాటలు తెంపరిమాటలేనని తేలిపోయిందని రామ్‌గోపాల్ రెడ్డి విమర్శించారు.

### కేంద్ర నిధుల్ని జగన్ దారిమళ్లిస్తున్నారు

మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేస్తానన్న జగన్, నాలుగున్నరేళ్లలో ఎందుకు ఆ పనిచేయలేదు? పాఠశాలల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వమిచ్చే నిధుల్ని కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. గత ఏడాది దాదాపు రూ.122కోట్లను ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించింది. అమ్మఒడి కింద ఏటా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తానన్న జగన్, నాలుగేళ్లు పూర్తయ్యేసరికి అటు విద్యార్థుల సంఖ్యలో, ఇటు ఇస్తున్న సొమ్ములో కోతపెట్టి, తల్లులకు గుండెకోత మిగిల్చారు. కడప డీఈవో రాఘవ రెడ్డి వ్యవహారశైలి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు అద్దం పడుతోంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎలాంటి ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేయడానికి వీల్లేదని, అలా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకుంటామని ఈ నెల 15వ తేదీన ఉత్తర్వులిచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి సమస్యలు, ఇతరత్రా కారణాలతో ఆందోళనలు చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో రాఘవరెడ్డి చెప్పడం దుర్మార్గం కాదా? ప్రభుత్వ టీచర్లు, విద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం డీఈవోకు ఎవరిచ్చారు. వైసీపీ నేతల సభలు, సమావేశాలకు ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని తరలించినప్పుడు డీఈవోకి నిబంధనలు గుర్తు రాలేదా? రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉత్తర్వులిస్తున్న డీఈవోపై స్థానిక కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎవరి అనుమతితో డీఈవో కడప జిల్లాలో ఉత్తర్వులు ఇస్తున్నారో ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలి. జగన్ విద్యావ్యవస్థను నాశనంచేస్తున్న తీరుపై మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు స్పందించాలని రామ్ గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వంగలపూడి అనితపై జరుగుతున్న నీతిమాలిన, విషప్రచారమంతా జగన్ చేయిస్తున్నదే

**- సోషల్ మీడియాలో విషప్రచారంచేసిన వారిని వదిలేసి, ఆమెపై తప్పుడు కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వ పైశాచకత్వంకాదా?**

**- పోలీసుల, వైసీపీ నేతల కుటుంబాల్లోని మహిళల్ని దూషిస్తే ఊరుకుంటారా**

**- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో దళితులపై దాడులు చేయడాన్ని జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీవారు ప్రత్యేక అర్హతగా పరిగణిస్తున్నారని, ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న దళితులైనా సరే, వారిపై దాడిచేయండి.. చంపేయండి అనేలా వైసీపీ మూకల్ని ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని, డాక్టర్ సుధాకర్ నుంచి టీడీపీ మహిళానేత వంగలపూడి అనిత వరకు అందరూ జగన్ అండ్ సైకో బ్యాచ్ బాధితులేనని టీడీపీ అధికారప్రతినిధి పిల్లి మాణిక్య రావు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్ పాలనలో దళితులు ఎవరూ రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదన్నంత దుర్మార్గంగా వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ వ్యవహరిస్తోంది. తెలుగుదేశం పార్టీలో కీలకస్థానంలో ఉన్న వంగలపూడి అనిత వ్యక్తిత్వాన్ని, ఆమె కుటుంబాన్ని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. అనితకు... వైసీపీ నేతలు, అపార్టీ పేటీఎమ్ బ్యాచ్‌కు ఎలాంటి విరోధాలులేవు. ఆమె చేసిన తప్పంతా వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగే అరాచకాలు, ముఖ్యంగా అడబిడ్డలపై జరిగే దారుణాల గురించి పాలకుల్ని నిలదీయడమే. దానికే వైసీపీ పేటీఎమ్ కుక్కలు, అ పార్టీకి చెందిన నీతి మాలిన వ్యక్తులు అనిత వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ, ఆమెను మానసికంగా వేధిస్తున్నారని మాణిక్యరావు ఆవేదన వ్యక్తం చేశారు.

### వాళ్ల ఇళ్లల్లోని ఆడవాళ్లను అంటే ఊరుకుంటారా?

కొన్ని వైసీపీ పేటీఎమ్ కుక్కలయితే జర్నలిస్టుల ముసుగులో అనిత వ్యక్తిత్వాన్ని దారుణంగా కించప రుస్తున్నారు. ఆమె ఇంటిపేరు, ఒంటిపేరుని, ఆమె వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని కించపరుస్తూ అనరాని మాట లంటున్నారు. అనితను అనరాని మాటలంటున్న వారిని ఒకటే అడుగుతున్నాం. ఆమెను అనేవారు ఎవరైనా సరే, ఏ కులం, ఏ పార్టీ వారు అయినాసరే, వారి తల్లులు, అక్కచెల్లెళ్లను కూడా అలానే అనగ లరా? అలాంటి అసభ్యపద జాలంతో అనితను దూషిస్తున్నారు. సజ్జనరావు అనే వ్యక్తి జర్నలిస్ట్ ముసుగులో అనితను దూషిస్తే, ఆమె అతనింటికివెళ్లి, అతని భార్యను ప్రశ్నించింది. దానికే అనితపై తప్పు డు కేసులు పెట్టారు. తనను ఇలా దూషించారని అనిత కేసుపెడితే దాన్ని తీసుకోని పోలీసులు, ఆమె ను దూషించినవారి కేసుని వెంటనే నమోదుచేసి, అనితపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడాన్ని ఏమనాలి? నిజమైన పోలీసులు ఎవరైనా ఇలా ప్రవర్తిస్తారా? నందిగామ సీఐ, ఎస్సై, ఎవరైనా సరే వారి కుటుంబ సభ్యుల గురించి ఎవరైనా విషప్రచారం చేస్తే సదరు పోలీస్ అధికారులు ఊరుకుంటారా? దళితవర్గానికి చెందిన ఆడబిడ్డ కష్టపడిచదువుకొని పైకొచ్చి, ఎమ్మె ల్యేగా పనిచేసి, టీడీపీలో కీలకస్థానంలో పనిచేస్తుం టే, జగన్ ఎంగిలి మెతుకులకు ఆశపడిన కొన్ని పేటీ ఎమ్ కుక్కులు ఆమెపై నీతిమాలిన ప్రచారం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? తనకు ఎదురవుతున్న అవమానాలు, వేధింపులపై ఆమె మాట్లాడకూడదా? దళిత ఆడబిడ్డ అంటే జగన్‌కు, ఆయన పార్టీవారికి, వైసీపీ పేటీఎమ్ కుక్కలకు ఎందుకంత అసూయ, ద్వేషమని మాణిక్యరావు ప్రశ్నించారు.

### జగన్‌ని మించిన దుర్మార్గులు ఎవరూ ఉండరని తెలుసుకోవాలి

డాక్టర్ సుధాకర్, సీఐ ఆనందరావు, పొలిటీషియన్ అనిత లాంటివాళ్లు దళితులుగా పుట్టి, అందరూ గర్వించే స్థాయికి రావడానికి ఎంత కష్టపడి ఉంటారు? సజ్జనరావు అనే వ్యక్తి హీనంగా విష ప్రచారం చేయటంతో, అతడి ఇంటికెళ్లి అనిత మాట్లాడితే, దానికి పెడార్థాలు తీసి, దుర్మార్గంగా మాట్లాడటం సిగ్గుచేటు. పశువులకు పుట్టినవారే అలా ప్రవర్తిస్తారు. సజ్జనరావుని తిట్టడానికి మాకు సంస్కారం అడ్డొస్తుంది. సజ్జనరావు అనితపై చేసిన దుష్ప్రచారానికి సంబంధించిన కామెంట్స్, ఫోటోలు, అసభ్యకర రాతల్ని పీ.ఎల్.ఆర్ అనే పేరుతో ఉన్న జర్నలిస్ట్ పోస్ట్ చేశాడు. సజ్జనరావు, పీ.ఎల్.ఆర్ లాంటి వారిని పట్టుకోవడం పోలీసులకు కష్టమా? పోలీసులు పట్టించుకోనందునే వైసీపీ పేటీఎమ్ కుక్కలు వీధుల్లో పడి మొరుగుతున్నాయి. తన ఎంగిమెతుకులు తినే కుక్కల్ని ఉసిగొల్పి జగనే, టీడీపీ నేతలపై, గిట్టని వారిపై విషప్రచారం చేయిస్తున్నారు. దళితులు తన బంధువులని చెప్పి, వారి గొంతులు కోయడానికి కత్తులు నూరుతున్నారు. నమ్మినవాళ్లు ఎవరైనాసరే, వాళ్లను నట్టేటముంచే స్వభావం జగన్ ది. ముఖ్యమంత్రి పదవికోసం తండ్రిని హెలికాప్టర్ ఎక్కించి చంపేశారు. ఎన్నికల్లో గెలవడానికి బాబాయ్‌పై గొడ్డలిపోట్లు వేసి, బాత్రూమ్‌లో పడుకోబెట్టారు. తల్లిని, చెల్లిని ఎన్నికల ప్రచారానికి వాడుకొని ఊడ్చి బయటపడేశారు. ఇంతకంటే దారుణమైన వ్యక్తి ఎవరైనా ఉంటారా? అలాంటి వ్యక్తి మోచేతినీళ్లు తాగే వైసీపీ పేటీఎమ్ కుక్కలు విశ్వాసంగా ఉంటాయనుకోవడం అత్యాశేనని మాణిక్యరావు అన్నారు.

### వచ్చే ఎన్నికల్లో దళితుల చేతుల్లో జగన్‌కు చావుదెబ్బ తప్పదు

జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు, ఆ పార్టీ రౌడీలు, పేటీఎమ్ బ్యాచ్ చేసే దుర్మార్గాలు, అరాచకాలు అన్నీ గమనిస్తున్నాం. ప్రతి అరాచకానికి భవిష్యత్‌లో సమా ధానం చెప్పుకోక తప్పదని జగన్‌ను హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో దళితులే లేకుండా చేయాలనుకుంటున్న జగన్ ఆశలు ఎప్పటికీ నెరవేరవు. వచ్చే ఎన్నికల్లో దళితజాతి కొట్టే దెబ్బ, జగన్‌కు చావుదెబ్బే అవుతుందని తేల్చి మాణిక్యరావు హెచ్చరించారు.

# ఒంగోలులో గిరిజన యువకుడిపై మూత్రం పోస్తే ముఖ్యమంత్రిలో స్పందన లేదు



**- గిరిజనుల్ని చిన్నచూపు చూస్తున్న జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం**

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దారునాయక్**

అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులు, గిరిజనులు నిత్యం భయభ్రాంతులతో బతుకుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దారునాయక్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులపై కక్షకట్టిన జగన్, వైసీపీ ప్రభుత్వం, అక్రమ కేసులతో వారిని హింసిస్తోందన్నారు. నెలక్రితం ఒంగోలులో గిరిజన యువకుడు మేటు నవీన్‌ను దారుణంగా అవమానించారు. అతని నోటిలో మూత్రం పోసి చిత్రహింసలకు గురిచేశారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన దానికంటే ఒంగోలులో జరిగిన దారుణమే తీవ్రమైనది. తనకు జరిగిన అవమానంపై నవీన్ పోలీస్ స్టేషన్లో కేసుపెడితే, దానిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జరిగిన దారుణం బాహ్య ప్రపంచానికి తెలిశాక మాత్రమే పోలీస్ వ్యవస్థలో కదలిక రావడం దురదృష్టకరం. జగన్మోహన్ రెడ్డి ఒక అజెండా ప్రకారమే గిరిజ నులపై హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారు. పల్నాడు జిల్లా నకరికల్లులో గిరిజన మహిళని వైసీపీ నేత శ్రీనివాసరెడ్డి దారుణంగా ట్రాక్టర్‌తో తొక్కించి చంపితే, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నెల్లూరు జిల్లాలో కార్పొరేటర్ గా ఉన్న గిరిజన మహిళ స్రవంతిని, సొంత పార్టీవారు అవమానిస్తే, ముఖ్యమంత్రి మాటమాత్రంగా కూడా స్పందించలేదు. ఉత్సవ విగ్రహం లాంటి ఉప ముఖ్య మంత్రి పదవి గిరిజనులకు ఇచ్చిన జగన్, మొత్తం జాతినే తన కాలి కింద అణిచేయాలని చూస్తున్నారు. రాజన్నదొర ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, గిరిజనులకు రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారు. కేవలం తన నియోజకవర్గానికే ఉపముఖ్య మంత్రి గా వ్యవహరిస్తూ, గిరిజనులపై జరిగే దారుణాల విషయంలో ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. ఐటీడీఏల్లో అవినీతి పెచ్చుమీరినా, రాజన్నదొర ఏనాడూ దానిపై స్పందించింది లేదని దారు నాయక్ విమర్శించారు.

### గంజాయి అమ్ముకొని జేబులు నింపుకునేది వైసీపీ నేతలు కార్యకర్తలా... చేయని నేరానికి జైలుకెళ్లాల్సింది గిరిజనులా?

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెంలో బాణావత్ లక్ష్మానాయక్ పై అక్రమ కేసులు పెట్టారు. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి దొరికినా జగన్మోహన్ రెడ్డి పభుత్వం గిరిజనుల్నే దోషులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. వైసీపీ ప్రభుత్వానికి గిరిజనులంటే చిన్నచూపు. జగన్ పాలనలో బతుకు దెరువులేక, గిరిజన కుటుంబాలు రాష్ట్రం విడిచి వలస పోతున్నాయి. గిరిజనులకు గత ప్రభుత్వం అమలుచేసిన 16 ప్రత్యేక పథకాల్ని జగన్ రద్దుచేశారు. గిరిజనుల్ని వేధిస్తూ, వారిని బలితీసుకుంటున్న ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో తగినబుద్ధి చెబుతాం. వైసీపీ నేతలు, కార్యకర్తలు, గంజాయి అమ్ముకొని జేబులు నింపుకుంటుంటే అమాయక గిరిజనులు జైళ్లకు వెళ్లాలా? గిరిజన గ్రామాలు తండాలకు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని జగన్ ప్రభుత్వం కావాలనే గిరిజనులపై కక్ష సాధింపులు, వేధింపులకు పాల్పడుతోందని దారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు/

# సైకో పాలనలో మహిళలకు రక్షణ లేదు




## తెలుగు మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి

**రామచంద్రపురం (చైతన్యరథం):** సైకో పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి అన్నారు. రామచంద్రపురం పార్క్ దగ్గర దుర్గమ్మ గుడి వద్ద తెలుగుమహిళలతో కలసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాస్తి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఎనిమిది గంటలకు ఒక మహిళ హత్యాచారానికి గురి అవుతుందని, రోజుకు యాభై మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని, మైనరు బాలికల రేప్‌లలో దేశంలో రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని, వైసీపీ పాలనలో మిస్సింగ్ కేసులలో నూటికి డబ్బై మంది మహిళలే ఉన్నారని, ప్రశ్నిస్తున్న మహిళలపై తప్పుడు కేసులు పెడుతూ వారిపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరంగా పోస్టులు పెడుతూ మానసికంగా హింసిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని, దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలే ఈ ప్రభుత్వాన్ని శాశ్వితంగా సాగనంపుతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు వంజరపు రాజేశ్వరి, బళ్ళ లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, కోణాల అనంతలక్ష్మి, సూదంశెట్టి వనిత, సుమలత, జాస్తి చక్రవర్తి, కొసనా శ్రీనివాసరావు, గుణ్ణం వినోద్ కుమార్, బొమ్ము రాంబాబు, లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## శృంగరవరపుకోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట (చైతన్యరథం):** 2024లో ఎలాగో వైసీపీ ప్రభుత్వం రాదని అన్ని సర్వే రిపోర్టులు తెలపడంతో జగన్మోహన్ రెడ్డి దిగులుతో వైసీపీ పేటియం బ్యాచ్‌లతో సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిస్తూ, మహిళలపై ఎదురుదాడులు చేయిస్తూ పైసాచిక ఆనందం పొందుతున్నారని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఇలాంటి సైకో బుద్ధులు ఇంకో సంవత్సరం వరకు రాష్ట్ర ప్రజలకు ఎటువంటి కీడుచేయకుండా జగన్మోహన్ రెడ్డికి సత్ప్రవర్తనలతో కూడిన మంచి బుద్ధిని ప్రసాదించాలని శృంగవరపు పేటలో ఉన్న అమ్మవారి ఆలయంలో దేవి అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్లలో రోజు రోజుకి మహిళాలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయి. కానీ తగ్గడం లేదు, తగ్గే చర్యలు కూడా చేతకాని వైసీపీ ప్రభుత్వం కానీ, సదరు రక్షణ వ్యవస్థలు కూడా చేపట్టకపోవడం జగన్మోహన్ రెడ్డి చేతకానీ నియంత పాలనకు అద్దం పడుతుందని అమె పేర్కొన్నారు. అసలు రాష్టంలో దిశా చట్టం ఎక్కడ పనిచేసిందని ఆమె వైసీపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతీ 8గంటలకు ఒక మహిళాపై అత్యాచారం, రాష్ట్రంలో రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో 70 శాతం పెరిగిన ఆడవాళ్లపై మిస్సింగ్ కేసులు, మైనర్ల బాలికల రేపు కేసుల్లో ఆంధ్రప్రదేశ్ రెండోవ స్థానంలో ఉందని ఆమె ఆరోపించారు. వీటన్నింటికీ భాద్యులు ఎవరూ అని ప్రశ్నించారు. అందుకే 2024లో రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తారని, మహిళలకు ప్రత్యేక చట్టం రూపొందిస్తున్న తెలుగుదేశం పార్టీని, అలాగే నారా చంద్రబాబు నాయుడుని మరల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రము, ప్రజలు బాగుంటారని మహిళలందరూ కూడా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గొర్లె కన్నతల్లి, దేవుపల్లి ప్రభ, గనివాడ లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షురాలు గన్ను బంగారమ్మ, వార్డు మెంబర్లు పెదగాడ లక్ష్మి, పొడుగు నాగమణి, మాజీ వార్డు మెంబర్ పొట్నూరు ధనలక్ష్మి, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ ఉపాధ్యక్షులు గుమ్మడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి




**కాకినాడ రూరల్(చైతన్యరథం):** భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట నిర్వహిస్తున్న 'వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి' 14వ రోజు కార్యక్రమం బుధవారం కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు రక్షణ సాధ్యపడుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా నిత్యం మహిళలు, యువతులపై అత్యాచారాలు, దాడులు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వైసీపీ పాలనలో మహిళా సాధికారత పూర్తిగా కుంటుపడిందని అదే సమయంలో వారిపై వేధింపులు, అరాచకాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. భారతీరెడ్డిపై ఎవరో ఏదో పోస్టు పెడితే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన వాసిరెడ్డి పద్మ ఇప్పుడెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వైసీపీ పేటీఎం కుక్కలతో పెట్టించే పోస్టుల పట్ల పోలీసులు ఎందుకు స్పందించరని నిలదీశారు. ముఖ్యమంత్రి భార్య గురించి పోస్టు వస్తేనే పోలీసులు స్పందిస్తారా?.. పవన్ కళ్యాణ్ కుటుంబంపైనా.. టీడీపీ మహిళలపై ఎవరేం మాట్లాడినా పోలీసులకు పట్టదా? అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో అందరికీ ఒక్కటే చట్టం అమలయ్యేదని, జగన్ ప్రభుత్వంలో కొందరికి చట్టాలు చుట్టాలవుతున్నాయని విమర్శించారు. మహిళల సమగ్ర ప్రగతి ప్రదాత చంద్రబాబు అని, టీడీపీ పాలనలో మహిళలకు ఆర్థిక ఉన్నతికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సరిదే నాగ హరినాథ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెండెం కృష్ణ, పార్టీ అధ్యక్షులు పెండెం శ్యామ్ గణేష్, పెండం గణేష్, ముద్రగడ స్వామి, కళ్యాణం అంజిబాబు, గాది అప్పారావు, కాకర్ల సుబ్బారావు, నరుకుర్తి ప్రసాద్, కామిరిశెట్టి నరసింగరావు, దూళ్ళ సత్యనారాయణ, పందూరి జయకృష్ణ, గంజా రాంబాబు, దొమ్మేటి వెంకటరమణ, బొజ్జ భవాని సాంబశివరావు, పట్టెం వెంకటేష్, ఎలగా లోవరాజు, పెంకె వీరబాబు, చల్మాజీ, వాసంశెట్టి సత్తిబాబు, పలివెల గాయత్రి, గంటా రమణ, కాదా చిన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలెండర్ పేలిన సంఘటన బాధితులకు ఆర్థిక సహాయం

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ఇటీవల డివిజన్లో గ్యాస్ సిలెండర్ పేలిన ప్రమాదంలో గాయాల పాలైన ఇంకొళ్ళు ప్రశాంతన్ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7500ల ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత డబ్బులను అందచేశారు. అనంతరం బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గంలోని ఏడో డివిజన్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పటమట సతీష్ చంద్ర, పెనుగొండ శ్రీనివాస్, దోమకొండ జ్యోతి రత్నాకర్, దోమకొండ రవి, పెరవళి శివకుమార్, రేపాకుల శ్రీనివాస్, పరసా లక్ష్మణ్, పి. సన్నీ, బట్టు మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ పాలనలో రివర్స్ పోలీసింగ్

- చట్టం వైసీపీ చుట్టం అన్నట్లుగా పోలీసుల ధోరణి
- నరసరావుపేట టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసులపై ప్రత్తిపాటి మండిపాటు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** జగన్ పాలనలో రివర్స్ పోలీసింగ్ జరుగుతోందని... అందుకే బాధితులపైనే కేసులు పెడుతున్నారని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. నరసరావుపేటలో జరిగిన ఘర్షణలో టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమని ప్రత్తిపాటి మండిపడ్డారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాళ్లు, కర్రలతో స్వైరవిహారం చేసి కొట్టిన వాళ్లను వదిలేసి బాధితులపైనే కేసులు పెట్టారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులపైనే కేసులు పెట్టడం సైకో పాలనకు నిదర్శనమన్నారు. పోలీస్ వ్యవస్థ వైసీపీ సర్కారుకు దాసోహమైందని.. చట్టం వైసీపీ చుట్టం అన్నట్లుగా పోలీసుల ధోరణి ఉందన్నారు. రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి ఒక చట్టం.. ప్రతిపక్ష పార్టీలకు మరో చట్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన నిందితుల్ని వదిలేసి... బాధితుల్నే పోలీసులు వేధిస్తున్నారని మండిపడ్డారు. పోలీస్‌స్టేషన్లను... వైసీపీ స్టేషన్లుగా మారిపోయాయని.. ఇండియన్ పీనల్ కోడ్‌ను.. వైసీపీ పీనల్ కోడ్‌గా మార్చేశారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతమని ప్రత్తిపాటి మండిపడ్డారు. వైసీపీ గూండాలకు పోలీసులే స్వేచ్ఛనిచ్చినట్లుందని.. చట్టాల్ని పక్కనపెట్టేసి అధికార పార్టీ నాయకులు చెప్పిందే చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. వైసీపీ దాడులు దినచర్యగా మారాయని.. పోలీసుల అండతో వైసీపీ నాయకులు మరింత రెచ్చిపోతున్నారని.. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రత్యక్షంగా పాల్గొని దాడులు చేయించారని ఎస్పీని కలిసి స్వయంగా ఫిర్యాదు చేస్తే కనీసం చర్యలు లేవన్నారు. టీడీపీ వారిపై మాత్రం హత్యాయత్నం కేసులు.. అధికార పార్టీ వారిపై బెయిలబుల్ కేసులా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కారంపూడిలోనూ టీడీపీ నేతలపై దాడి జరిగితే వారిపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేసి జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంకుశ వైసీపీ గూండాయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. పోలీసులు పక్షపాతం చూపడం మానకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదని ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు.

## ఓటర్ జాబితా సర్వేపై కమిటీ ఇన్‌ఛార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలి

- ఇంటిగ్రేటెడ్ శిక్షణా శిబిరంలో జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట(చైతన్యరథం) :** ఓటర్ జాబితా సవరణ సర్వేపై బూత్ కమిటీ ఇన్చార్జిలు అప్రమత్తంగా ఉండాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు ఇంటిగ్రేటెడ్ శిక్షణ నిర్వాహకులు శివశంకర్ పాల్గొని శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. జగ్గంపేట నియోజక వర్గంలో ఇప్పటికే 7వేల ఓటర్లను గ్రామాలలో లేని ఓటర్లను, చనిపోయిన వారిని గుర్తించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓటర్ వెరిఫికేషన్ మ్యాపిం గ్, అట్రిబ్యూషన్, బాట్ ద్వారా ఎలా పనిచేయ్యాలి.. ఈ నెల 21 నుండి బి ఎల్ ఏ లు నిర్వహించబోతున్న సర్వేలో బూత్ కమిటీ కన్వీనర్‌లు ఎలా వారితో కలిసి పని చెయ్యాలన్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం తొలగించిన ఓట్ల పై వేరిఫికేషన్ వంటి విషయా లతో బాటు రియల్ టైం స్ట్రేటజీ గురించి సోషల్ మీడియా, మన టీడీపీ యాప్ వినియోగం గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా బూత్ కమిటీ కన్వీనర్లకు, ఐటీడీపీ వాళ్లకు స్కిల్ డెవలప్మెంట్ పెరుగుతుందని తద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ , క్లస్టర్ ఇంచార్జులు, సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## 20వ రోజు ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమం



**పుంగనూరు (చైతన్యరథం):** పులిచర్ల మండలం, యాలంకివారి పల్లి పంచాయితీలో "ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రారెడ్డి" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నేత చల్లా రామచంద్రారెడ్డి పర్యటించారు. టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దఎత్తున చల్లా రామచంద్రారెడ్డికి గజమాలతో సన్మానించి ఆహ్వానించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టో కరపత్రాన్ని ఇంటిఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ఏవిధంగా లబ్ది చేకూర్చుతామో వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ, సోషల్ మీడియాను కీలకంగా తీసుకొని పని చేయాలి : ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్ (చైతన్యరథం):** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అందరూ సిద్ధంగా ఉండాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో టీడీపీ కార్యాలయం నందు ఆర్‌టీఎస్, ఓటర్ వేరిఫికేషన్ పై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులకు "ఇంటిగ్రేటెడ్ శిక్షణ" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు.

## ఉంగుటూరులో తెలుగు మహిళల ఆత్మీయ సమావేశం

- 40 రోజుల పాటు పెద్ద ఎత్తున్న ప్రజల్లోకి వెళ్ళడానికి తీర్మానం చేసుకున్న మహిళలు



**ఉంగుటూరు (చైతన్యరథం):** నియోజకవర్గం ఉంగుటూరు గ్రామంలో పాతూరి కళ్యాణమండపంలో ఏలూరు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సునీత ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళ లందరం కలిసి మహాశక్తి పథకాలను చంద్రబాబు నాయుడి సూచనల మేరకు 40 రోజులు దీక్షగా 'మహాశక్తి చైతన్య యాత్ర' కార్యక్రమాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకువెళ్ళడానికి తీర్మానం చేసుకోవడం జరిగింది.

అలాగే ఏ సభలో అయితే మన అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు అవమానించ బడ్డారో అదే సభలో మళ్ళీ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే వరకు విశ్రమించేది లేదని మహిళ లంతా కలసి ప్రతిజ్ఞ చేయటం జరిగింది.

# స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు

- విభజన హామీలు సాధించడంలో వైసీపీ ఎంపీలు విఫలం
- వైసీపీపై మండిపడ్డ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగజగదీశ్వరరావు



**అనకాపల్లి (చైతన్యరథం):** రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర సమస్యల మీద పార్లమెంట్లో గళం విప్పాల్సిన పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులు కేవలం జగన్‌రెడ్డి అవినీతి అక్రమాలు సిబిఐ, ఈడి కేసులు నుండి కాపాడడానికి కోసమే పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధా నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. వైసీపీ పార్టీ తరపున రాజ్యసభ నుండి 31 మంది పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు కలిపి ఉన్నారని వీరంతా కలిసి ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్రానికి ఏం సాధించారో రాష్ట్ర ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. 10 ఏళ్ల రాష్ట్ర విభజన హామీల పరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా పార్లమెంటు సభ్యుల్లో చలనం లేదని... కేవలం జగన్‌రెడ్డి భజనకి సమయం హెచ్చిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజనకు సంబంధించి తెలంగాణ నుంచి ఆంధ్రాకు రావలసిన నిధులు, విధులు హక్కులు కేసిఆర్‌కు తలవగ్గి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీశారని అన్నారు. ప్రత్యేక హోదా తెస్తామని, విశాఖ రైల్వే జోన్ తెస్తామని, పోలవరం పూర్తి చేస్తామని, ఎన్నికలకు ముందు ఓట్లు వేయించుకొని ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో కేంద్రం నుండి ఒక ప్రాజెక్టు గాని, ఒక కంపెనీ గాని తీసుకురాలేదన్నారు. నాడు విభజన చట్టంలో కేంద్రం కేటాయించిన కేంద్ర సంస్థలకు కేవలం నిధులు కూడా తీసుకు రాలేదని ఇది చాలా బాధాకరమన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన నిధులు కూడా అడగలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని, ఇందుకు జగన్‌రెడ్డి అవినీతి, అక్రమ కేసులే కారణమన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, ప్రాజెక్టులపై ఏనాడు కూడా పార్లమెంటు సభ్యులతో జగన్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేయలేదని, ఒకవేళ ఏర్పాటు చేసిన తమ స్వప్రయోజనాలు కోసమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడూ ప్రయత్నం చేయలేదన్నారు. జగన్‌రెడ్డి అప్పుల కోసం ఢిల్లీ యాత్ర చేయడం తప్ప హక్కులు సాధించడంలో ఏమాత్రం శ్రద్ధ లేదని తన కేసులు తమ్ముడు అవినాష్‌రెడ్డి అరెస్టు కాకుండా లాబీయింగ్ ఎక్కువ సమయం కేటాయించారని, ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు వారివారి రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తుంటే జగన్ మాత్రం కేసుల మాఫీ కోసం ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి ఫేక్ సర్వేలు చేయించి మరోసారి అధికారంలోకి వస్తున్నామని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేసున్నారని అన్నారు. ఏం సాధించారని ప్రజలు వైసీపీకి మళ్ళీ ఓట్లు వేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ ఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని, నిర్భయంగా వారి విధానాలను రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు.

# కోటంరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీగా యువత చేరిక

- కండువాలు కప్పి ఆహ్వానించిన కోటంరెడ్డి సోదరులు



**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయం వద్ద యువ నాయకులు సందీప్, భాస్కర్, శ్రీకాంత్, బాదుల్లా, రాహుల్ సాయి, మస్తాన్ ఆధ్వర్యంలో వందలాది మంది యువత టీడీపీలో చేరారు. కోటంరెడ్డి సోదరులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో భారీ జనసందోహం, యువత కేరింతలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రాష్ట్ర రైతు కార్యదర్శి గున్నయ్య , జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వైసీపీ ప్రభుత్వంలో రక్షణ లేదు

- చింతపూడిలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ
- మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పెద్ద ఎత్తున ర్యాలీ




**చింతలపూడి (చైతన్యరథం):** మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలకు సంబంధించి చింతలపూడి నియోజకవర్గంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించటం జరిగినది. జంగారెడ్డి గూడెం పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ మహిళా కమిటీ కన్వీనర్ చిలపరెడ్డి ఇంద్రాణి అధ్యక్షతన, జంగారెడ్డిగూడెం పట్టణ మహిళా అధ్యక్షురాలు కోటగిరి ప్రమేల జంగారెడ్డిగూడెంలోని గంగానమ్మ గుడిలో ముందుగా పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ కరుటూరి రమాదేవి మాట్లాడుతూ.. మద్యపానం నిషేధం చేస్తానన్న ఈ ప్రభుత్వం, నిన్న పత్రికా ప్రకటనలో మద్యం మీద ఎక్కువ ఆదాయం వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. , రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని, యువత గంజాయికి బానిసై పాడైపోతుందని ఉదాహరణకు జంగారెడ్డిగూడెం నిన్న జరిగిన దాడులని ఆమె పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో అసెంబ్లీ నుంచి గ్రామాల వరకు అన్ని చోట్ల మహిళలపై శారీరకంగా, మానసికంగా దాడులు జరుగుతున్నాయని జాతీయ స్థాయిలో నేర రికార్డులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు కోటగిరి ప్రమీల మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ప్రతి రోజులో రెండు అకృత్యాలు,దాడులు మహిళలపై జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిటీ కార్య నిర్వాహణ కార్యదర్శి పగడం సౌభాగ్యవతి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో మహిళలు పట్ల చాలా అసభ్యంగా పోస్టులు పెడుతున్నారని ఇది మహిళల్ని మానసికంగా హింసించడమే అని వారి గౌరవాన్ని అపహాస్యం చేయడమే అని అవేదన వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా మహిళా కార్యదర్శి గుళ్లపుడి శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చాక మహిళకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డీఆర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు రాజాన పండు, ప్రధాన కార్యదర్శులు కుక్కల మాధవరావు, తూటికుంట రాము, కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు, కన్నా శ్రీదేవి, చిలుకూరు లక్ష్మి, మిడత పెంటయ్య, చిట్రోజు తాతాజీ, ముళ్ళపూడి శ్రీను, ఘంటా రామారావు, చేను ప్రసాద్, తోట కృపవరం, గడిబోయిల రాధాక్రిష్ణ, పరసా రాంబాబు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాను గంజాయి రాజధానిగా చేసేస్తారా!

- పల్లెలకు విస్తరించిన గంజాయి వాసన.. గాఢ నిద్రలో అధికార యంత్రాంగం
- మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం):** చిత్తూరు జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి ముఠాలు స్వైర విహారం చేస్తున్నాయని, జిల్లాలోని మారుమూల పల్లెల్లో సైతం గంజాయి వాసన గుప్పుమంటుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చిత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ... యువకులు, విద్యార్థులు లక్ష్యంగా గంజాయి ముఠా స్వైర విహారం చేస్తున్నాయని, ఒకప్పుడు చిత్తూరు జిల్లాలోని పలమనేరు, కుప్పం, ఉద్యానవన పంటలకి, కూరగాయలకి పేరు ప్రఖ్యాతలుగాంచిందన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం చిత్తూరు జిల్లా గంజాయికి, నాటు సారాకి కేంద్రంగా మారిందన్నారు. విద్యార్థులు, యువకులే లక్ష్యంగా గంజాయి ముఠాలు పనిచేస్తున్నాయన్నారు. గంజాయి కేసుల్లో చిన్న చిన్న చేపల్ని పట్టుకుంటున్న పోలీసులు.. తిమింగళాలను మాత్రం వదిలేస్తున్నారని అన్నారు. చిత్తూరును గంజాయికి రాజధానిగా చేస్తారేమోనన్న అనుమానం కలుగుతోందన్నారు. జిల్లాలో అధికార పార్టీ నేతల అండదండలతో విచ్చలవిడిగా గంజాయి లభ్యమౌతుందని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి జిల్లలోకి గంజాయి సరఫరా అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు.

ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి నేడు పల్లెలకు విస్తరించిందన్నారు. విద్యార్థులు, యువకుల భవిష్యత్తుని సర్వనాశనం చేస్తున్న గంజాయిని అరికట్టడంతో పాటు మత్తులో దాడులకు పాల్ప డుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేశ్ యాదవ్, బీసీ సెల్ పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు మండల ప్రధాన కార్యదర్శి రఘు, చిత్తూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకుడు కందస్వామి, పూతలపట్టు మాజీ సర్పంచ్ నిత్యానందం, నియోజకవర్గం బీసీ సెల్ నాయకుడు ఏకాంబరం, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

- తెగులు సోకిన పత్తిపంటను పరిశీలించిన బికే. పార్థసారథి



**సత్యసాయి జిల్లా (చైతన్యరథం):** ఇటీవల పత్తిపంటకు తెగుళ్ల సోకడంతో రైతన్నలు ఎకరాకు రూ.25000 నష్ట పోతున్నారని, వ్యవసాయాధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలని పెనుకొండ నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ బికే. పార్థసారథి డిమాండ్ చేశారు. బుధవారం రొద్దం మండలం ఎమ్. కొత్తపల్లి గ్రామంలొ తెగులు సోకిన పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం నేరుగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పంట నష్ట నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలొ జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, అశ్వర్త నారా యణ, హరీష్, సర్పంచ్ నాగరాజు,మంజు,చంద్రశేఖర్ నాయుదు, చంద్ర, అక్బర్, నారాయణప్ప, ఈరప్ప, ధనుంజయ్య, సోమశేఖరప్ప,కిష్టప్ప, ప్రభాకర్,రాజప్ప, హరి, రొద్దకాంపల్లి నారాయణ, నాగరాజు, బుడ్డన్న,పాతర్ల పల్లి నాగరాజు, రామక్రిష్ణ, మధు, వడిశలప్ప, నాగరాజు, చిన్న సుబ్బారాయుదు, ముత్యాలు, అంజి, మల్లయ్య, బాబు, సత్యశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్‌గౌడ్ హంతకులను వెంటనే శిక్షించాలి

- పాణ్యంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకుల నిరసన



**పాణ్యం (చైతన్యరథం):** పదోతరగతి విద్యార్థి అమర్నాథ్‌గౌడ్‌ను హత్య చేసిన నింధితుల్ని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ బీసీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన వారు... అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాగం కావాలి... రాజారెడ్డి రాజ్యాగం వద్దు... అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

తప్పు చేసిన వారిని జగన్ రెడ్డి కాపాడుతున్నారని, అమర్నాథ్ గౌడ్ హత్య జరిగి నెల రోజులు గడిచిన ఇప్పటికి హంతకులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీదే గెలుపు

- ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి
- ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే అధికారమని, అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు. మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని ఉరుకుందు గ్రామంలో ఒక ప్రవేటు ఫంక్షన్ హాలో మంత్రాలయం నియోజకవర్గం స్థాయి క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూతు ఇన్‌చార్జ్‌లకు ఓటర్లు వెరిఫికేషన్, మన టీడీపి, బాటయాప్, సోషల్ మీడియా పై ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ శిక్షణ, టియన్‌యస్‌ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామంజినేయులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని,తెలుగు రైతు ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు,కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, క్లస్టర్ ఇన్ చార్జ్‌లు,యల్లారెడ్డి, భరద్వాజ్ శేట్టి,చావిడి వెంకటేష్,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,కురువ మల్లికార్జు న,బాపురం వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, నియోజ కవర్గం అధ్యక్షులు టిపు సుల్తాన్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్,టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినే టర్ విజయ రామిరెడ్డి, ఐటిడిపి బృందం, టి యన్ యస్ఎఫ్, తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలకు లెక్క చేయని వైసీపీ ప్రభుత్వం

- అరుణానదిలో ఇసుక తవ్వకాలు ఆపాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చిన ఆగని వైనం
- ప్రశ్నించిన వారిపై దాడులు
- ఇసుకను యథేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత ఆగ్రహం



**సత్యవేడు (చైతన్యరథం)** : నాగలాపురం మండలంలోని అరుణా నదిలో ఇసుక తవ్వకాలు ఆపాలని ఎన్జిటి, సుప్రీంకోర్టులు ఆదేశాలు ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం లెక్క చేయకుండా తవ్వకాలు జరపడం గర్హనీయమని తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నరసింహయాదవ్ విమర్శించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే హేమలతతో పాటు స్థానిక నాయకులతో కలిసి నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగ వద్ద ఇసుక తవ్వకాలు జరుపుతున్న రీచ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణానిధిలో విచ్చలవిడి ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని ఇసుక తవ్వకాలు ఆపాలని ఎన్జిటీ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లినట్లు గుర్తు చేశారు. అయితే సుప్రీంకోర్టు కూడా ఎన్జిటీ ఆదేశాలను సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కానీ అరుణానిధిలో వైసిపి నాయకులు బరితెగించి సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా ఇసుక తరలిస్తుండడం ఏమనుకోవాలి అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే హేమలత మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గంలో గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అరాచక, దౌర్జన్య పాలనను తాను ఇప్పుడు చూస్తున్నానని ఆమె విమర్శించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురి చేయడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏముందన్నారు. వైసిపి నాయకులు పోలీసు, రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకుని ఇక్కడి ఇసుకను ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత టిడిపి ప్రభుత్వంలో అరుణా నది పరివాహక ప్రాంతంలోని ప్రజల, రైతుల అభ్యర్థన మేరకు ఇసుక తవ్వకాలను చంద్రబాబు నిషేధించిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా, ఇసుక తవ్వకాలు జరుగుతుండటం శోచనీయమన్నారు. అరుణానదిలో వైసీపీ తోడేళ్ల దాటికి నది స్వరూపమే మారిపోయి, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. వైసిపి నాయకుల ధన దాహానికి అంతులేకుండా పోయిందని, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను కొల్లగొడుతూ రాత్రి, పగలు వందలాది వాహనాల్లో తమిళనాడు, బెంగళూరుకు తరలిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. అరుణానదిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆపాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

# అమర్నాథ్ హత్యలో ప్రథమ ముద్దాయి జగన్‌రెడ్డే

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ టీడీపీ ఆధ్వర్యంలో రచ్చబండ



**పామర్రు (చైతన్యరథం):** అల్లారు ముద్దుగా పెంచుకున్న బిడ్డ పెట్రోల్ మంటల్లో ఆవిరైపోయాడు. ఆ బిడ్డను కోల్పోయిన తల్లి కడుపుకోత, కన్నీటి ఆవేదన జగన్ రెడ్డికి కనిపించడం లేదా అని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. బుధవారం తోట్లవల్లూరు మండలం కనకవల్లిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్ అధ్యక్షతన మహిళలతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ చెరుకుపల్లి మండలంలో అమర్నాథ్ గౌడ్ హత్యలో అసలు నిందితుడు జగన్‌రెడ్డేనన్నారు. విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, కల్తీ మద్యం అమ్మకాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు. గంజాయి మత్తులో వైసీపీ రౌడీ మూకలు చేస్తున్న అరాచకాలకు పసిపిల్లవాడు బలైపోయాడు. వేలాది మంది మహిళలు కడుపుకోతతో తల్లడిల్లుతున్నారు. జగన్ రెడ్డి కాసుల కక్కుర్తిలో ప్రజల ప్రాణాలను హరిస్తున్నాడు. పసిబిడ్డపై పెట్రోల్ పోసి కాల్చేసి చంపితే.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గానీ, హోం మంత్రిగానీ కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు. ప్రజల ప్రాణాలు తీస్తూ వికటాట్టహాసం చేస్తూ తనను మించిన నీచుడు లేడు అనేలా జగన్ రెడ్డి తయారయ్యాడన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్స్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరిగిన నేర సంస్కృతికి, బిడ్డల చావులకు, మహిళల మాంగళ్యాలు తెగి పడడానికి జగన్ రెడ్డి ధన దాహమే ప్రధాన కారణం. తన ఖజానా నింపుకోడానికి గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని జగన్ రెడ్డి రాష్ట్రంలో ప్రోత్సహిస్తున్నాడు. బాపట్లలో జరిగిన అమర్నాథ్ గౌడ్ హత్య నిందితులు గంజాయి మత్తులోనే దుర్మార్గానికి పాల్పడ్డారని పోలీసులే బట్టబయలు చేశారు. ఈ కేసులో ప్రథమ ముద్దాయి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి అని అన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో....నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు వీరంకి పరుశురాం, వీరంకి వరహాలరావు,కనగాలా వాసు, ఈడే వాసు, నర్రా అప్పారావు,బచ్చుల చింతయ్య, ధర్మవరపు తిరపతయ్య, నెక్కలపూడి మురళి, గోరిపర్తి గోపయ్య, బొడ్డు సుగణాకర్, చాలసాని కసి, వీరంకి గురునాదం, గోళ్ళ శివ మండల బీసీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం అంగనవాడి డ్వాక్రా అధ్యక్షురాలు చీదర్ల మల్లిక ,గుంటూరు తూర్పు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వజ్జాలక్ష్మి ఆధ్వర్యంలో, రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనితపై అసభ్యకరమైన పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తూ ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు.

వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

# మెగా జాబ్ మేళా

▲ ప్రభుత్వం చేయలేని పని తాము చేస్తున్నామన్న వెనిగండ్ల రాము



**గుడివాడ (చైతన్యరథం):** నిరుద్యోగ రహిత గుడివాడే లక్ష్యంగా, చదువుకున్న యువతకు ఉపాధి కల్పించాలనే ధ్యేయంతో వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించామని టీడీపీ నేత వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్న ఆయన... యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ... జాబ్ మేళాల ద్వారా నియోజకవర్గంలో 2000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, బి-ఫార్మశీ, ఎం-ఫార్మశి, పీజీ అర్హత గలవారు ఇంటర్వ్యూలకు హాజరైయ్యారని, సమాజ ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నదే తన ఆశయమన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ తీరుతో ఏపీ నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, చంద్రబాబు హయాంలో తెచ్చిన వేల కోట్ల పెట్టుబడులు సర్కారు తీరుతో పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని వెనిగండ్ల రాము అవేదన వ్యక్తం చేశారు. కొత్త కంపెనీలు రావు... ఉన్నవీ వెళ్లిపోతున్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు, సంపద సృష్టి అంటే వైసీపీ ప్రభుత్వానికి తెలియదన్నారు. జగన్ పాలనలో యువతకు ఉద్యోగాలు లేక పెడదారి పడుతున్నారని, ప్రభుత్వం చేయలేని పని తాము చేస్తున్నామన్నారు. గుడివాడలో కంపెనీలు పెట్టేందుకు పలువురు ఎన్ ఆర్ ఐలు ఆసక్తిగా ఉన్నా... ప్రస్తుత ప్రభుత్వ పనితీరు బాగోలేకపోవడంతో వారు ముందుకు రావడం లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడంతో పాటు యువతకు స్కిల్ డెవలెప్మెంట్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తామని వెనిగండ్ల రాము తెలిపారు.

## జగన్ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేదు

▲ రామచంద్రపురంలో జాస్తి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిరసన




**రామచంద్రపురం (చైతన్యరథం):** జగన్ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి అన్నారు. రామచంద్రపురం పార్క్ వద్దనున్న దుర్గమ్మ గుడి వద్ద తెలుగు మహిళలతో కలసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాస్తి విజయలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి ఎనిమిది గంటలకు ఒక మహిళ హత్యాచారానికి గురి అవుతుందని, రోజుకు యాభై మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని, మైనరు బాలికల రేప్‌లలో దేశంలో రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని, వైస్సార్సీపీ పాలనలో మిస్సింగ్ కేసులలో నూటికి డబ్బై మంది మహిళలే ఉన్నారని, ప్రశ్నిస్తున్న మహిళలపై తప్పుడు కేసులు పెట్టడమే కాకుండా వారిపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరంగా పోస్టులు పెడుతూ మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు వంజరపు రాజేశ్వరి , బళ్ళ లక్ష్మి , దొమ్మలపాటి విజయలక్ష్మి , కోణాల అనంతలక్ష్మి, సూదంశెట్టి వనిత, సుమలత, జాస్తి చక్రవర్తి, కొసనా శ్రీనివాసరావు, గుణ్ణం వినోద్ కుమార్, బొమ్ము రాంబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను కట్టడి చేయండి

- తిరుపతి కలెక్టర్ కు టీడీపీ నేత నరసింహ యాదవ్ వినతి



**తిరుపతి (చైతన్యరథం):** తిరుపతి కేంద్రంగా పెద్దఎత్తున అధికార పార్టీ నేతలు దొంగ ఓట్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో వాలంటీర్ల జోక్యం ఉండకూడదని కోరుతూ తిరుపతి కలెక్టర్ కు తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ వినతిపత్రం అందజేశారు. దొంగ ఓట్లను వెంటనే తొలగించాలని ఆయన కోరారు. ఫేక్ ఐడీ కార్డులతో దొంగ ఓట్ల నమోదు చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని వైసీపీ ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- గుంటూరులో కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కోవెలమూడి రవీంద్ర కోరారు. గుంటూరు నల్లచెరువులో బుధవారం చంద్రన్న ఆశయ సాధనకై భవిష్యత్తుకి గ్యారంటీని కార్యక్రమం ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహానాడు వేదిక విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరప్రతాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశక్తితో టీడీపీ విజయం తథ్యం

- కావలి టిడిపి మహిళా నేతలు



**కావలి (చైతన్యరథం):** మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమంటూ మహిళ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మహాశక్తి'తో టిడిపి విజయం తథ్యమన్నారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం భారీగా తెలుగు మహిళలు మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సాయిబాబా సన్నిధిలో మహిళలందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. మహిళలకు రక్షణ లేదంటూ వాపోయారు.

క్రిమినల్స్ అందలం ఎక్కితే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మహిళ శక్తితో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతితో పాటు గోర్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, రాధమ్మ, ఆయేషా, బత్తమ్మ, సుప్రజ మరియు పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాంతీయం

చైతన్యరథం

# మహాశక్తి చైతన్య రథాన్ని ప్రారంభించిన

## మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

**గుంతకల్లు (చైతన్యరథం):** భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్యరథాన్ని గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ బుధవారం తన క్యాంప్ కార్యాలయం నందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసే చంద్రబాబు మహిళలకు పెద్దపీట వేస్తూ వారి ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరచడం కోసం ప్రవేశపెట్టిన మహాశక్తి కార్యక్రమం ఒక శక్తిగా మారుతుందన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలి, చైతన్యవంతులు కావాలని ఉద్దేశంతో ఆనాడు మహిళా సంఘాలను ప్రారంభించారని పేర్కొన్నారు. ఇక భవిష్యత్తు గ్యారెంటీ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి అన్నదాతకు ఏడాదికి 20,000 చొప్పున



అందిస్తామన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను మనమందరం ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా నాయకులు కసాపురం గ్రామంలో మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సరోజమ్మ, లక్ష్మిదేవి, అంజలి, జయమ్మ, బీ.ఎల్ లక్ష్మి, మాధవి, నిలవతి తదితరులు పాల్గొన్నారు.

---

### ఈ నెల 21నుంచి రాప్తాడులో

## మహాశక్తి చైతన్యయాత్ర

- రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజుల పాటు కొనసాగనున్న యాత్ర
- ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసిన టీడీపీ
- వివరాలు వెల్లడించిన తెలుగుదేశం పార్టీ మహిళానేతలు

**రాప్తాడు (చైతన్యరథం):** మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈనెల 21వ తేదీ అనగా శుక్రవారం నుంచి మహాశక్తి చైతన్య యాత్ర చేపట్టనున్నారు. ముఖ్యంగా మహిళా నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఈ యాత్ర కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామం నుంచి ప్రారంభం కానుంది. మాజీ మంత్రి పరిటాల సునీత ఈ కార్యక్రమంలో పాల్గొని యాత్రను ప్రారంభిస్తారు. మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ మహాశక్తి చైతన్య యాత్ర చేపడుతున్నట్టు మహిళా నేతలు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రచార వాహనాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజుల పాటు, 1750 మంది మహిళా నేతలు, 7000 ప్రాంతాలలో తిరిగి, 50 లక్షల మంది మహిళలను కలుసుకుంటారని వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాల్లో 41 గ్రామ పంచాయతీలలో ఈ యాత్ర సాగేలా ప్రణాళిక తయారు చేసినట్టు వివరించారు. కనగానపల్లిలోని ముత్తవకుంట్లలో ఈనెల 21న యాత్ర ముత్తవకుంట్లలో ప్రారంభమై.. 22న మామిళ్లపల్లి, 24న అనంతపురం రూరల్



మండలం తాటిచెర్ల, 25న రాచానపల్లి, 26న అత్మకూరు మండలం ముట్టాల గ్రామాల్లో యాత్ర సాగుతుందన్నారు. మిగిలిన రోజులకు సంబంధించిన షెడ్యూల్ ను త్వరలో ప్రకటిస్తామని మహిళా నేతలు తెలిపారు. మహిళలకు రక్షణగా చట్టాలను మరింత బలోపేతం చేసే విధంగా టీడీపీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఇలాంటివన్నీ ప్రజల్లోకి తీసుకెళ్తామని.. యాత్ర జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

---

## మహాశక్తి పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్లాలి

**- ప్రత్తిపాడులో మహాశక్తి వాహనాలను ప్రారంభించిన మాకినేని**

**ప్రత్తిపాడు (చైతన్యరథం):** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే మ్యానిఫెస్టోలో మహిళల కోసం పొందుపర్చిన ప్రతి అంశాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసి చూపుతుందనే విషయాన్ని ప్రజల్లోకి



తీసుకెళ్లేందుకు ప్రతి మహిళ మహాశక్తి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత మాకినేని పెద్దరత్తయ్య వ్యాఖ్యానించారు. మహాశక్తి వాహనాన్ని నియోజకవర్గంలోని తిక్కిరెడ్డిపాలెం గ్రామంలో జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

---

## మహిళల జోలికొస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

- కళ్యాణదుర్గంలో తెలుగు మహిళల నిరసన ర్యాలీ

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** మహిళల జోలికొస్తే ఏ ప్రభుత్వాలకైనా పుట్టగతులు ఉండవని నియోజకవర్గ తెలుగు మహిళలు హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ



ఇన్ ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచన మేరకు పట్టణంలో మహిళలపై దాడులను నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... సైకో జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై వేధింపులు దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళలను అణిచివేయాలని చూస్తే వైసీపీ కేరాఫ్ అడ్రస్ బంగాళాఖాతమేనని తెలిపారు. మహిళలందరూ ఒక శక్తిగా మారి సైకో జగన్ రెడ్డిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

---

## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

**– యనమల దివ్య ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ**

తుని (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నిరసిస్తూ నియోజకవర్గ టీడీపీ మహిళా నేత యనమల దివ్య అధ్వర్యంలో మహిళల అత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో దిశా యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించి.. 24 గంటల్లో నేరస్తులకు శిక్ష వేస్తామని సీఎం జగన్ చెప్పే మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్య మంత్రిని చేయాల న్నారు. మహిళా ద్రోహి జగన్ రెడ్డి అని దివ్య ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమం లో పలు వురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటర్ వేరిఫికేషన్ త్వరగా పూర్తయ్యే విధంగా సహకరించాలి

- నూటికి నూరుశాతం ఓటర్ల ప్రక్రియకు సహకరించాలని బూత్ కన్వీనర్లకు పిలుపు
- ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట (చైతన్యరథం):** ఓటర్ల వెరిఫికేషన్ వీలైనంత త్వరగా నూరుశాతం ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా బూత్ కన్వీనర్లు సహకరించాలని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. కొత్తవలస మండలంలో ఉన్న 68 పోలింగ్ కేంద్రాల బూత్ కన్వీనర్లు అందరికీ కొత్తవలస మండల పార్టీ కార్యాలయంలో ఇంటగ్రేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శృంగవరపు కోట నియోజకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్ 99 శాతం, ఐడెంటిఫికేషన్ 80 శాతం మాత్రమే పూర్తయిందన్నారు. మిగిలిన ఒకటి మరియు 20 శాతం పూర్తి చేయవలిసిన భాద్యత బూత్ కన్వీనర్లుపై ఉందన్నారు. దీనికి సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వీలైనంత త్వరగా నూరుశాతం ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా బూత్ కన్వీనర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ఆఫ్ లైన్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని 21, జులై నుండి 21 ఆగష్టు వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ) ఇంటింటికి వస్తారని, వారితో పాటు, టీడీపీ పార్టీ తరుపున శృంగవరపుకోట నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలో ఏర్పాటైన బూత్ కన్వీనర్లు వెళ్లాలన్నారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో ఎక్కడైనా డబుల్ ఎంట్రీ ఉన్నా, వలస వెళ్లినా, మరణించిన వారు ఉన్నా, తప్పుడు ఓటర్లు ఉన్నా సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ) దృష్టికి తీసుకువెళ్లాలని బూత్ కన్వీనర్లుకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ బూత్ కన్వీనర్లులో ఒకరు అడిగిన ప్రశ్నకు మాట్లాడుతూ ఓటర్ జాబితాల్లో జీరో జీరోతో ఉన్న ఓటర్లకు కొత్త డోర్ నెంబర్లు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జీరో జీరోలతో నమోదైన ప్రతి ఇంటికి తప్పనిసరిగా కొత్త డోర్ నెంబర్ వేయాలని బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)కు ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా ప్రతీ బూత్ కన్వీనర్లు కూడా వీటి మీద కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## సాంకేతికతపై ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలి

- సామర్లకోటలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



**పెద్దాపురం (చైతన్యరథం):** ప్రతి ఒక్కరూ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని, టీడీపీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటేడ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని సామర్లకోట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు పేర్కొన్నారు. టీడీపీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మన టీడీపీ యాప్‌ను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు కార్యదర్శి కంటె మోహన్ జగదీష్, సామర్లకోట మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, సామర్లకోట మండల టీడీపీ సీనియర్ నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ, సామర్లకోట పట్టణ టీడీపీ నాయకులు బడుగు శ్రీకాంత్, సామర్లకోట రూరల్ టీడీపీ నాయకులు అకూనూరి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పెంకే వెంకటేష్, సామర్లకోట పట్టణ మరియు సామర్లకోట రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### నారాయణరెడ్డి సమక్షంలో

## టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ నేత



**మార్కాపురం (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, వైసీపీ పని అయిపోయిందని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం పొదిలి మండలంలోని కంభలపాడు గ్రామంలోని వైసీపీకి చెందిన 20 కుటుంబాల వారు నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కుండువా కప్పి ఆహ్వానించారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? వైసీపీని ఎప్పుడు వదిలించుకుందామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ధమాల చెన్నయ్య, ధమాల చెన్నకేశవలు, ధమాల బాల చెన్నయ్య, ధమాల మాచర్ల, ధమాల బ్రహ్మానాయుడు, ధమాల బాలచంద్ర కుటుంబాలు వారు ఉన్నారు.

## బూత్ కన్వీనర్లే పార్టీకి బలం

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ (చైతన్యరథం):** బూత్ కన్వీనర్లే పార్టీకి బలమని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్. ఎస్ బేగ్ సూచించారు. బుధవారం విజయవాడలోని కేశినేని భవన్‌లో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని డివిజన్లను మూడు జోన్లుగా విభజించి షేక్.హబీబ్ ని, సుఖసి కిరణ్ కుమార్, యేదుపాటి రామయ్యని నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీ వారితో జరిగే ఎన్నికల యుద్ధంలో పోరాటం చేసేది బూత్ కన్వీనర్లు అని, సైనికులుగా మారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 21 నుంచి అగస్టు 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బూతులు ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియ అన్ని రాజకీయ పార్టీలకు ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించిందని ఈ వెరిఫికేషన్ సమయంలో పార్టీ బూత్ ఏజెంట్‌లు, బిఎల్వోలు, ఓటర్ లిస్ట్ లోని తప్పులను సరిచేసి, అధికారపార్టీకి అనుకూలంగా ఎన్నికల అధికారి ఏవైనా తప్పులు చేస్తే ఉన్నతాధికారులకు,పార్టీ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలన్నారు. తప్పనిసరిగా బూత్ కన్వీనర్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఓటింగ్, పర్సెంటేజ్‌ని పెంచాలన్నారు. ఎన్నికల వెరిఫికేషన్ లో ఎక్కడైనా వాలంటీర్లు పాల్గొంటే వాలంటీర్లు వచ్చినట్లుగా రుజువు చేసేందుకు ఫోటో కూడా తీయలని జిల్లా ఓటర్ వెరిఫికేషన్ ఇన్‌ఛార్జ్ షేక్ ఖజా సూచించారు. ఓటర్ వెరిఫికేషన్ సమయంలో పార్టీ ఏజెంట్లు కూడా ఎన్నికల అధికారితో కలిసి ఓటర్ లిస్ట్‌లో తప్పులను సరిచేసి ఓటర్ లిస్ట్ ప్రక్షాళన చేసేందుకు ప్రధాన భూమికగా నిలవాలని ఓటర్ వెరిఫికేషన్ నియోజకవర్గం పరిశీలకులు ముడికొండ శివ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఆర్ టీఎస్ కన్వీనర్ కోడెబోయిన స్రవంతి, మరుపిళ్ళ తిరుమలేష్, సారిపల్లి రాధాకృష్ణ, ధనేకుల వెంకట సుబ్బారావు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్ చార్జ్ లు, యూనిట్ ఇన్ చార్జ్ లు, బూత్ ఇన్ చార్జ్ లు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చిన జగన్‌రెడ్డి

▲ కడప పార్లమెంట్ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా ధ్వజం



**కడప (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చి జగన్ రెడ్డి గద్దెపై కూర్చొని చోద్యం చూస్తున్నాడని కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ.. విజయనగరంలో టీడీపీ సానుభూతి పరులైన కృష్ణ మాస్టారుని వైస్సార్సీపీ సైకోలు వాహనంతో గుద్ది, అదే వాహనానికి కట్టి ఈడ్చుకొని వెళ్లి , కళ్ళలో పొడిచి, తాళ్ళతో చావబాది చంపినా ప్రభుత్వం ఏంచేయలేదని, కౌన్సెలింగ్‌కి పిలిచారని ఒక్క దళిత ఎస్సైపై పోలీస్ స్టేషన్లోనే చెయ్యి చేసుకున్న వైఎస్సార్సీపీ నాయుడుపై చర్యలు తీసుకోకపోక 2 గంటలలోనే విడిపించడం దారుణమన్నారు. గ్రామ వాలంటీర్లు రౌడీలు,రేపిస్ట్, దొంగల లాగా తయారయ్యి ఉమ్మడి చిత్తూర్ జిల్లాలో మైనర్ అమ్మాయిని రేప్ చెయ్యడం, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇంట్లో చొరబడి మహిళా మెడలోని గొలుసుని లాకొని పరారైన వాలంటీర్, ఉమ్మడి కర్నూల్ జిల్లాలో తల్లి, కూతురుని కిడ్నాప్ చెయ్యడం వల్ల ఇలాంటి భయాందోళనలకు రాష్ట్ర ప్రజలు గురవుతున్నార న్నారు. అక్కని ఏడుపిస్తున్నాడని అడ్డం పడిన తమ్ముడిని అతి కిరాతంగా పెట్రోల్ పోసి తగల పెట్టిన వైస్సార్సీపీ నాయకుడిని ఇంత వరకు కనీసం పార్టీ నుండి కూడా సస్పెండ్ కూడా చెయ్య లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులో గిరిజన యువకుడిని రక్తం వచ్చినట్టు కొట్టి నోట్లో మూత్రం పోసిన పట్టించు కోకుండా చోద్యం చూస్తున్నారని, ఇలాంటివి ఎన్ని సంఘటనలు జరుగుతున్నా ముఖ్యమంత్రికి కనీసం కొద్దిగా అయినా బాధ ఉందా లేదో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాటి మనిషిగా కనీసం స్పందించకుండా తప్పులు చేసిన వారి పైన కనీస చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి వుండి, ఆంధ్రప్రదేశ్‌ని మరో బీహార్ లాగా తయారు చేసి కూడా, 175 కి 175 సీట్లు వస్తాయని ఎలా అంటున్నారో ఆయనకే తెలియాలన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మేలుకొని కులాలతో, మతాలతో, రౌడీ మూకలతో పరిపాలన చేసే ఈ సైకో ముఖ్యమంత్రిని , వైస్సార్సీపీ నాయకులని ఇంటికి పంపి, రాష్ట్రాన్ని విజన్‌తో అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోయే నాయకుడు మన నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోని, పుత్తా నరసింహారెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఈ మీడియా సమావేశములో కమలాపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాఘవ రెడ్డి, కడప పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా , మండల బీసీ నాయకులు గుజ్జులా నారాయణ, గండి నారాయణ , సుబ్బారెడ్డి, మాబు, రమణారెడ్డి, గంగవరం ప్రసాద రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

▲ డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు ఇప్పించిన ఘనత చంద్రబాబుదే

▲ జగన్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

▲ కార్పొరేటర్ దేవినేని అపర్ణ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే మహిళ సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోని మళ్ళీ మహిళ అభ్యున్నతికి పునాదులు వేసుకోవలసిన అవసరం మహిళలందరి పై ఉందని కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్లోని బ్రహ్మానందరెడ్డి నగర్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంక్షేమానికి అమలు చేసే సంక్షేమ పథకాల అవశ్యకతను తూర్పు తెలుగుమహిళలు మహాశక్తి వాహనం ద్వారా స్థానిక మహిళలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రకటించిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశాసి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ.. ఇప్పుడున్న డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు ఇప్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాల అమలు పేరుతో అరకొరగా డబ్బులు ఇచ్చి పన్నుల రూపంలో ప్రభుత్వం ఇచ్చిన దానికంటే రెట్టింపు మొత్తంలో నగదును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేస్తోంద న్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో రూ.450లు ఉన్న గ్యాస్ సిలెండర్ ధర జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రూ.1150లు చేరిందన్నారు.

చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి మహిళకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడ పిల్లకు నెలకు రూ.1500లు ఇవ్వడమే కాకుం డా, జిల్లా పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి సంక్షేమానికి పెద్దపీట వేసేలా చంద్ర బాబు మ్యానిఫెస్టోలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, కొనసాని నాగమణి, మాదల చిన్నతల్లి, షేక్. షకీలా బేగం, పి. రత్నశ్రీ, పొనమాల లక్ష్మీ, పఠాన్ మదార్బీ, పీలా కళావతి, భారతి, వరలక్ష్మీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితాలో అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలి

▲ శ్రేణులకు సూచించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో గెలిచేందుకు అధికార వైసీపీ భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు కార్యక్రమానికి తెర తీసిందని, టీడీపీ మద్దతుదారుల ఓట్లు తొలగిస్తూ... బూత్‌లు మార్చేస్తోందని నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం సత్తెనపల్లిలో నిర్వహించిన నియోజకవర్గం పోలింగ్ బూత్‌స్థాయి సమావేశంలో కన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితాలో అక్రమాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏపిలో టీడీపీ అనుకూల ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల నమోదు వంటి చర్యలను విడిచిపెట్టకుండా వాటిపై అను నిత్యం పోరాడాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో అధికార పార్టీ వైసీపీ దుర్మార్గపు చర్యలకు తెగిస్తోందన్నారు. నకిలీ, దొంగ ఓట్లును గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేయాలని కన్నా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

### వైసీపీ ప్రభుత్వ పాలనలో..

# మహిళలకు రక్షణ కరువు

- ప్రశ్నించిన మహిళలపై అసభ్యకరంగాపోస్టులు పెడుతూ, మానసికంగా హింసిస్తున్నారు
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**రాజోలు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. తాటిపాకలో దుర్గమ్మ గుడి వద్ద మహిళా నాయకురాళ్లతో కలసి పూజలు నిర్వహించి తాటిపాక నాలుగు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతీ ఎనిమిది గంటలకు ఒక మహిళ హత్యాచారానికి గురి అవుతుందని, రోజుకు యాభై మంది మహిళల పై భౌతిక దాడులు జరుగుతున్నాయని, మైనర్ బాలికల రేప్‌లలో దేశంలో రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండటం బాధాకరమన్నారు. వైసీపీ పాలనలో మిస్సింగ్ కేసులలో నూటికి డెబ్భై మంది మహిళలే ఉన్నారని, ప్రశ్నిస్తున్న మహిళలపై తప్పుడు కేసులు పెడుతూవారిపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరంగా పోస్టులు పెడుతూ మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో




మహిళలు బయటకు రావడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని, దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేసిన ప్రభుత్వం వైసీపీ అని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలే ఈ ప్రభుత్వాన్ని శాశ్వతంగా సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని గొల్లపల్లి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందెల పద్మ, సర్పంచ్ కడలి దుర్గాదేవి, ఎంపీటీసీ తాడి దుర్గ, తాడి నాగ దుర్గ, కడలి పద్మ, పిల్లి శ్రీరామ్మూర్తి, గుద్దటి చిట్టబ్బాయ్, పితాని సూరిబాబు, ఉల్లంపర్తి భాస్కరావు, వలవల శేఖర్, మార్టిన్ రాంబాబు, మదన అంకరాజు, సారిక అంజనేయులు, కట్టా భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల తనిఖీ కార్యక్రమం చేపట్టాలి



- శ్రేణులకు యనమల కృష్ణుడు సూచన

**తుని (చైతన్యరథం)** : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూలై 21వ తేది నుంచి అగష్టు 21వ తేది వరకు ప్రతి ఇంటికి వెళ్లి బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల తనిఖీ కార్యక్రమం బూత్ లెవల్ ఏజెంట్ లు నిర్వహించి ఓటర్ లిస్ట్ ను సరిచూసుకోవాలని రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు సూచించారు. నియోజకవర్గంలోని తొండంగి మండలం, ఒంటిమామిడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ చొక్కా అప్పారావు అధ్వర్యంలో మండల క్లస్టర్స్, యూనిట్ ఇన్ ఛార్జ్, బూత్ ఇన్ ఛార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కనీసం రోజులో 2 గంటలు అయిన పార్టీ కార్యక్రమల కోసం సమయం కేటాయించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్, యూనిట్ ఇన్‌ఛార్జ్, బూత్ ఇన్‌ఛార్జ్, మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఉందా..?




- రాప్తాడు నియోజకవర్గ టీడీపీ మహిళల ఆగ్రహం
- పాపంపేటలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ

**రాప్తాడు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని.. రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగు తున్న దాడులు, అత్యాచారాలను నిరసిస్తూ వారు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం పరిధిలోని పాపంపేటలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ముందుగా పెద్దమ్మ అమ్మ వారి దేవస్థానంలో పూజలు నిర్వహించిన అనంతరం నిరసన ర్యాలీ ప్రారంభించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. మార్గ మధ్యలో ప్రజలకు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు.

ఈసందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకు దిశ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి కానీ.. అక్కడ మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.

### కేజీ రూ.30కే టమాటా అందిస్తున్న

# బుద్ధా వెంకన్న

- భారీగా పెరిగిన టమాటా ధరలు
- రేట్లు పెరుగుదలకు నిరసనగా సొంత నిధులతో పంపిణీ



**విజయవాడ (చైతన్యరథం):** దేశవ్యాప్తంగా టమాటా ధరలు భారీగా పెరిగాయి. ఏపీలో కూడా రేట్లు అదిరిపోతున్నాయి.. దీంతో ప్రభుత్వం పూర్తిగా చేతులు ఎత్తిసింది. అయితే మార్కెట్ ధర కంటే చాలా తక్కువకే పేదలకు టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న కేజీ టమాటాలను రూ.30లకే అందిస్తున్నారు. పెరిగిన టమాటా రేటుతో పేదలు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన ఆయన విజయవాడలో టమాట రేటు తగ్గేంత వరకు పశ్చిమ నియోజకవర్గంలోని పేద ప్రజలకు కేజీ రూ.30కే టమాటాలను అందిస్తామన్నారు. అందులో భాగంగా 13వ రోజు బుధవారం స్థానిక 44వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్ వద్ద పేదలకు తన సొంత నిధులతో తోపుడుబండిపై టమాటాలను తీసుకువచ్చి పేదలకు బుద్ధా వెంకన్న పంపిణీ చేశారు. టమోటా రేట్లు పెరుగుదలకు నిరసనగా తాను ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. కేజీ రూ.30లకే టమాటాలు లభ్యం కావడంతో పలువురు కొనుగోలు చేసేందుకు పోటీపడ్డారు.

చైతన్యరథం

# నేటి నుండే పార్లమెంట్ సమావేశాలు

**✸ వాడి, వేడిగా జరిగే అవకాశం ✸ కేంద్రానికి ప్రతిష్ఠాత్మకంగా ఢిల్లీ బిల్లు**



పార్లమెంట ఉభయ సభల వర్షాకాల సమావేశాలు గురువారం నుంచే మొదలుకానున్నాయి. జాతీయస్థాయిలో కేంద్రంలో అధికార, ప్రతిపక్ష కూటముల ఏర్పాట్ల నేపథ్యంలో ప్రారంభమై ఆగస్టు 21 వరకు జరిగే ఈ సమావేశాలు ఆసక్తికరంగా సాగవచ్చని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రెండు వివాదాస్పద బిల్లులతోపాటు మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాత్మక వాతావరణం, ఇటీవల ఒడిశాలో జరిగిన భారీ రైలు ప్రమాదం, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ రద్దు వంటి విషయాలు అధికార, ప్రతిపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీయవచ్చు.

లోక్ సభకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 26ప్రతిపక్ష పార్టీలు 'ఇండియా (ఐఎన్‌డిఐఏ)'గా ఏర్పడగా.. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ 38పార్టీల భాగస్వామ్యంతో విస్తరించింది. ఈ దిశగా రెండు రోజుల క్రితం బెంగళూరు, ఢిల్లీలో ప్రతిపక్ష, అధికార కూటములు తమ బలాబలాలను ప్రదర్శించి ఎన్నికల వాతావరణానికి తెరతీశాయి. దేశంలోని 64 జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఈ రెండు కూటముల్లో భాగస్వాములవటం... తదనంతర పరిణామాలు రాజకీయ ఆసక్తిని రేకెత్తించాయి.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 21 కొత్త బిల్లులతోపాటు కొన్ని పాతవాటిని ఉభయ సభల ఆమోదం కోసం ప్రవేశపెట్టే అవకాశముంది. వీటిలో ముఖ్యంగా రెండు బిల్లులు... గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (ఎమెండ్ మెంట్) బిల్లు 2033, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023 ఆమోదింపచేసుకోవటాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

ఢిల్లీ ప్రభుత్వ అధికారుల అజమాయిషీ, బదిలీలకు సంబంధించి చాలాకాలంగా కేంద్రం మరియు ఆప్ ప్రభుత్వాల మధ్య కొనసాగిన వివాదం సుప్రీం కోర్టుకు చేరి అక్కడ ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పురాగా.. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కుదించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆర్డినెన్స్ జారీ చేసింది. నిబంధనల ప్రకారం ఆ ఆర్డినెన్స్ స్థానంలో పార్లమెంట్ చట్టం తీసుకురావడానికి ఈ వర్షాకాలపు సమావేశాల్లో మోదీ ప్రభుత్వం ఉభయ సభల్లో బిల్లులు ప్రవేశపెట్టనుంది. ఈ విషయంపై కొంతకాలం మీమాంసను కొనసాగించిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలే ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును పార్లమెంట్ లో వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. ఈ కాంగ్రెస్ హామీ తరువాతనే అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ రెండు రోజుల క్రితం బెంగళూరులో జరిగిన ప్రతిపక్ష కూటమి సమావేశానికి హాజరైంది.

లోక్ సభలో బీజేపీకి 303 సీట్లతో స్వతహాగా మెజార్టీ ఉండగా.. రాజ్యసభలో కొంత భిన్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం 238 మంది సభ్యులున్న ఎగువ సభలో మెజార్టీకి 120 మంది సభ్యుల మద్దతు అవసరంకాగా.. అధికార ఎన్డీఏ కూటమికి 111 మంది బలం ఉంది. ప్రతిపక్ష కూటమి బలం 106. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం విషయం ఆసక్తికరంగా మారింది. టీడీపీ, వైసీపీ, భారత రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్, జనతాదళ్ (సెక్యులర్) వంటి పార్టీలు జాతీయ స్థాయిలోని అధికార, ప్రతిపక్ష కూటముల్లో చేరలేదు.

నేటి డిజటల్ యుగంలో ప్రజల వ్యక్తిగత సమాచారం చోరీ, దుర్వినియోగాలపట్ల పెరుగుతున్న ఆందోళన నేపథ్యంలో ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023ని నేటి నుండి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకునే విషయంలో కొన్ని కేంద్ర సంస్థలకు ఈ బిల్లులో మినహాంపులు ఇచ్చే విషయంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

పార్లమెంట్ నూతన భవనం నిర్మింపబడి ప్రధానమంత్రి మోడీ చేతులమీదుగా జాతికి అంకితం చేయబడినప్పటికి రేపటి నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలు పాత పార్లమెంట్ భవనంలోనే జరుగుతాయని అధికారులు తెలిపారు.

గత ఆదివారంనాడు తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ సమావేశాల్లో ఉభయ సభల్లో చేపట్టాల్సిన విషయాలపై పార్టీకి చెందిన సభ్యులకు సూచనలు చేశారు. పోలవరం ప్రాజెక్టులో జాప్యం, రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక, విధ్వంస పాలన, పెరుగుతున్న రుణాలు, ఇతర ముఖ్య విషయాలను చేపట్టాలని సూచించారు.

## రోడ్డు కోసుకుపోయి ప్రవాహంలో పడ్డ కారు: ముగ్గురు మృతి

సిమ్లా/ధర్మశాల: హిమాచల్ ప్రదేశ్‌లోని నాంక్నేరి ప్రాంతంలో రోడ్డు కొంత భాగం కోసుకుపోవటంతో కారు దిగువన నీటి ప్రవాహంలో పడి ముగ్గురు వ్యక్తులు మరణించారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు మాట్లాడుతూ నీరత్-నాంఖేరి-పాండధర్ లింక్ రోడ్డులో కొంత భాగం కోసుకుపోవటంతోఅదుపు తప్పిన కారు ప్రవాహంలో పడిందని తెలిపారు. మూడు మృతదేహాలను పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెలికి తీశారు. కంగ్రాలో, బియాస్ నీటి మట్టం పెరగడంతో గాంధార మరియు మయాని ప్రాంతాల్లో చిక్కుకున్న 55 మందిని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. కాగా కాంగ్రా జిల్లాలోని ఇండోరా సబ్-డివిజన్‌లో బియాస్ నది నీటిమట్టం పెరగడంతో వరద నీటిలో చిక్కుకున్న 55 మందిని భద్రతా సిబ్బంది తొమ్మిది గంటల పాటు శ్రమించి క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 125 మంది వర్ష సంబంధిత సంఘటనలు, రోడ్డు ప్రమాదాలలో మరణించారు. రాష్ట్రంలో మొత్తం మీద రూ. 4,691 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఈ నెల 22 వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## పదేళ్ల బాలికను హింసించిన మహిళా పైలట్ దంపతలకు దేహశుద్ధి



న్యూఢిల్లీ: ఢిల్లీలోని ద్వారకలో 10 ఏళ్ల బాలికను ఇంటి పనుల కోసం పెట్టుకుని చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణతో మహిళా పైలట్‌తో పాటు ఆమె భర్తకు కూడా స్థానికులు దేహశుద్ధి చేశారు. పైలట్ యూనిఫాంలో ఉన్న మహిళను ప్రజలు పదే పదే చెప్పుతో కొడుతుండగా తీసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె సహాయం కోసం ఏడుస్తుండగా, జుట్టు పట్టుకుని లాగుతూ అనేక మంది మహిళలు ముకుమ్మడిగా ఆమెపై దాడి చేసి చితకబాదారు. ఏకకాలంలో కొట్టబడింది. ఒక సమయంలో, ఆమె "క్షమించండి" అని అరవడం ప్రారంభించింది, కానీ దాడి కొనసాగుతుంది. ఆమె భర్తను కొందరు వ్యక్తులు విడివిడిగా దాడి చేయడం చూస్తున్నారు. గుంపు దాడిని ఆపడానికి కొంతమంది జోక్యం చేసుకోవడంతో అతను తన భార్యను రక్షించడానికి ప్రయత్నించాడు. ఒక వ్యక్తి "ఆమె చచ్చిపోతుంది" అని అరుస్తున్నట్లు వినబడింది. నివేదికల ప్రకారం, దంపతులు రెండు నెలల క్రితం ఇంటి పనుల కోసం 10 ఏళ్ల బాలికను తీసుకువచ్చారు. బాలిక బంధువు ఒకరు బుధవారం ఆమె శరీరంపై గాయాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. దొంగతనం చేశారనే అనుమానంతో బాలికను పైలట్ దంపతులు తీవ్రంగా కొట్టినట్లు తెలిసింది. బాలిక చేతులపై, కళ్ల కింద కాలిన గాయాల గుర్తులు కనిపించడంతో బాలిక బంధువులు, స్థానిక ప్రజలు గుంపులుగా దంపతులపై దాడికి దిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దంపతులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నారు. ద్వారకకు చెందిన సీనియర్ పోలీసు అధికారి ఎం హర్ష వర్ధన్ కూడా బాలిక చేతులపై కాలిన గాయాలను గుర్తించారు.

# ఎనిమిది రాష్ట్రాలకు భారీ వర్ష హెచ్చరికలు



**న్యూఢిల్లీ:** దేశంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారడంతో పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలను దాదాపు పది రోజులుగా వరద కష్టాలు వీడటం లేదు. తాజాగా, మరో ఎనిమిది రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ చేసింది. ఈ రాష్ట్రాల్లో ఒక్క రోజులో 115.6 నుంచి 204.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. గోవా, మహారాష్ట్ర, ఒడిశా, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లో వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రాబోయే ఐదు రోజుల్లో గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. గుజరాత్‌లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తమైంది. వచ్చే నాలుగైదు రోజుల్లో ఈశాన్యం, తూర్పు భారతంతో పాటు వాయువ్య ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, తూర్పు యూపీ, కొంకణ్ తీరం, కర్ణాటక, అండమాన్ నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా విస్తారంగా వర్షాల కురుస్తాయని పేర్కొంది. మధ్య పాకిస్థాన్ నుంచి పంజాబ్ మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీంతో పాటు రాబోయే 48 గంటల్లో వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ప్రజలకు భద్రతా సూచనలను జారీ చేసింది.

### మరోసారి ఉగ్రరూపంలో యమున

**దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది మళ్లీ ఉగ్రరూపం దాల్చడంతో నగరవాసులు భయాందోళనలకు గురవుతున్నారు.**

గత కొద్ది రోజులుగా ఈ నదీ ప్రవాహం తగ్గుముఖం పట్టగా.. బుధవారం ఉదయానికి నీటిమట్టం మళ్లీ ప్రమాదకర స్థాయిని దాటింది. ఢిల్లీలో కూడా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర జల కమిషన్ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయానికి ఢిల్లీ పాత రైల్వే వంతెన వద్ద యమునా నది నీటి మట్టం ప్రమాదకర స్థాయి (205.33 మీటర్లు)ని దాటి 205.48 మీటర్లుగా నమోదైంది. ఈ సాయంత్రానికి ఇది 205.72 మీటర్లను చేరే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతవారం యమునా నది నీటిమట్టం ఆల్‌టైం గరిష్ఠానికి చేరి 208.66 మీటర్లుగా నమోదవడంతో ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించిన విషయం తెలిసిందే.

## రాష్ట్రంలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు

**అమరావతి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం మరికొన్ని గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే ఐదు రోజులపాటు ఏపీలోని వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. మరోవైపు, దక్షిణ ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మరో ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఐదు రోజులపాటు సముద్రం అల్లకల్లోలంగా మారుతుందని, వేటకు వెళ్లొద్దని మత్స్యకారులను హెచ్చరించారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. ఏపీలోని ఉత్తర కోస్తాపై అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. ఉత్తర కోస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు, మిగతా ప్రాంతాలతోపాటు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఏజెన్సీ, కొండ ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదవుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. గడచిన 24 గంటల్లో అత్యధికంగా చింతూరులో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. పాడేరు మండలం రాయగడ వంతెన పొంగి 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పర్దనపుట్టు మత్స్యగెడ్డ పొంగి 50 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## బెంగళూరులో ఉగ్రదాడుల కుట్ర భగ్నం: ఐదుగురి అరెస్ట్



**బెంగళూరు:** కర్ణాటక రాజధాని బెంగళూరులో ఉగ్రదాడుల కుట్రను పోలీసులు నిర్వీర్యం చేశారు. నగరవ్యాప్తంగా దాడులకు ప్లాన్ చేసినట్టుగా భావిస్తున్న ఐదుగురు ఉగ్రవాదులను సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) బెంగళూరులో అరెస్టు చేసింది. అరెస్టయిన వారిని జునైద్, సోహైల్, ఉమర్, ముదాసిర్, జాహిద్‌లుగా గుర్తించారు. వారి నుంచి మొబైల్ ఫోన్లతో పాటు పలు పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, విచారణ నిర్వహిస్తున్నారు. ఈ ఉగ్రకుట్రకు సంబంధించి మరో ఐదుగురు అనుమానితుల కోసం లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అరెస్టయిన ఐదుగురు నిందితులకు 2017లో జరిగిన ఓ హత్యకేసులో ప్రమేయం ఉందని పోలీసులు తెలిపారు. ఆ హత్య కేసులో బెంగుళూరు సెంట్రల్ జైలుకి వెళ్లిన వీరికి అక్కడ కొంతమంది ఉగ్రవాదులతో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఉగ్రదాడులకు శిక్షణ పొందారని వెల్లడించారు. నగరంలో ఉగ్ర దాడులకు సంబంధించిన ప్లాన్‌పై సీసీబీకి సమాచారం అందడంతో నిందితులను అరెస్టు చేశారు.

## మొబైల్ ఫోన్ అతిగా వాడొద్దన్నారని జలపాతంలో దూకిన బాలిక



ఛత్తీస్‌గఢ్ (చైతన్యరథం):అదే పనిగా మొబైల్ ఫోన్ వాడకంపై తల్లిదండ్రులు తిట్టడంతో, ఒక బాలిక ఏకంగా జలపాతంలోకి దూకేసింది. అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్‌లోని చిత్రకూట్ చౌకీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. చిత్రకూట్ జలపాతంలోకి 90 అడుగుల ఎత్తు నుండి ఆ బాలిక దూకుతుండగా తీసిక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సమీపంలో అటూఇటూ తిరుగుతూ జలపాతం అంచుకు చేరుకున్న బాలికను గమనించిన కొందరు వ్యక్తులు అడ్డుకునేందుకు ప్రయత్నించేలోగానే ఆమె లోపలికి దూకేసింది. అయితే అదృష్టవశాత్తూ  కొన్ని మీటర్ల దూరంలో ఆమె ఒడ్డుకు కొట్టుకువచ్చింది. బాలిక సమీపంలోనే నివసిస్తోంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా, మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడినందుకు బాలికను తల్లిదండ్రులు మందలించారని, అందుకే ఆమె ఈ దారుణానికి ఒడిగట్టిందని తెలిసింది. ఆమెను కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

**- విద్యుదాఘాతానికి 16 మంది మృతి**

**- వంతెన రెయిలింగ్‌లో విద్యుత్ ప్రవాహమే కారణం**



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో వంతెన రెయిలింగ్‌లో విద్యుత్ ప్రవాహం కారణంగా విద్యుదాఘాతానికి గురై 16 మంది మృతి చెందారు. మృతుల్లో ఒక పోలీసు, ముగ్గురు హెూంగార్డులు ఉన్నారు. నమామి గంగే ప్రాజెక్టు కింద మురుగునీటి శుద్ధి కర్మాగారంలో భాగమైన ఈ వంతెన చమోలి జిల్లాలోని పిపాల్‌కోటి గ్రామ సమీపంలో అలకనంద నదిపై ఉంది. వంతెనను ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవటమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మెజిస్ట్రియల్ విచారణకు ఆదేశించారు. మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగిందని చమోలీ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రమేంద్ర దోభాల్ తెలిపారు. ఒక సెక్యూరిటీగార్డు విద్యుదా ఘాతంతో మరణించాడని ఫోన్ రావటంతో పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లారన్నారు. అక్కడ వంతెన రెయిలింగ్‌లో విద్యుత్ ప్రవహిస్తుండటంతో ఒక పోలీసు, ముగ్గురు హెూంగార్డులు సహా 22మంది విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారన్నారు. వీరిలో 15 మంది ఆసుపత్రిలో మరణించగా, ఏడుగురు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులను హెలికాప్టర్ల ద్వారా రిషికేశ్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)కి తరలించారన్నారు. ఈ ఘటనకు గల కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు జరుగుతోందని అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)వి మురుగేశన్ తెలిపారు.

చైతన్యరథం

# ప్రపంచ వ్యాప్తంగా వేడి సెగలు

**రోమ్:** ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోయాయి. ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కార్చిచ్చులు కూడా చెలరేగుతున్నాయి. ప్రజలు నీరు ఎక్కువగా తాగాలని, ఎండల్లోకి వెళ్లరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. చైనా, అమెరికాలో ఉష్ణోగ్రత సూచీలు కొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. 27 రోజులపాటు వరుసగా 35 డిగ్రీల సెల్సియస్ (95 ఫారెన్‌హీట్) కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో చైనా రాజధాని బీజింగ్ 23ఏళ్ల రికార్డును బద్దలు కొట్టింది. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్ర రాజధాని ఫీనిక్స్‌లో 49 సంవత్సరాల తరువాత తొలిసారిగా 19వ రోజుల పాటు వరుసగా 43.3 డిగ్రీల సెల్సియస్, అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. టెక్సాస్‌లోని శాన్ ఏంజెలో పట్టణంలో, ఉష్ణోగ్రతలు 104-108 ఫారెన్‌హీట్ (40-42 డిగ్రీల సెల్సియస్‌కి చేరుకుంటాయని అంచనా వేశారు. ఫ్రాన్స్‌లోనూ ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరాయి. దక్షిణ ఫ్రాన్స్‌లో, ఆల్ప్ డి హ్యూజ్‌లోని ఆల్పైన్ స్కీ రిసార్ట్‌లో రికార్డు స్థాయిలో 29.5 డిగ్రీల సెల్సియస్ నమోదైంది, అయితే పైరినీస్ పర్వత ప్రాంతంలోని వెర్డున్‌లో మొదటిసారిగా 40.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను విస్మరిస్తే పరిస్థితి దారుణంగానే ఉంటుందని ఐక్యరాజ్య సమితి ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఓ)పేర్కొంది. ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉంటాయి, ప్రపంచం మరింత తీవ్రమైన వేడిగాలులకు సిద్ధం కావాలని జెనీవాలో డబ్ల్యుఎంఓ సీనియర్ సలహాదారు జాన్ నైర్న్ విలేకరులతో అన్నారు. ఇలా ఉంటే గ్రీకు రాజధాని ఏథెన్స్‌కు వాయువ్యంగా, డెర్వెనోహొరియా అడవిపై కార్చిచ్చు కారణంగా పొగ మేఘాలు వ్యాపించాయి. రాజధాని సమీప ప్రాంతాల్లో మూడు రోజుల క్రితం మొదలైన కార్చిచ్చు ఇంకా రగులుతూనే ఉంది. ఇక్కడ బుధవారం ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు. లూట్రాకి సముద్రతీరంలోని అడవుల్లో మంటలు తగ్గటం లేదు. కానరీ దీవులలో, దాదాపు 400 మంది అగ్నిమాపక సిబ్బంది మంటలతో పోరాడుతున్నారు. 3,500 హెక్టార్ల అటవీప్రాంతం దగ్ధమయింది. 4,000 మంది నివాసితులను ఖాళీ చేయించారు. ఇటలీ, స్పెయిన్‌ల్లో ఉష్ణోగ్రతలు భరించలేని విధంగా ఉన్నాయి. ఇటాలియన్ ద్వీపాలు సార్డినియా, సిసిలీల్లో 2021 ఆగస్టులో సిసిలీలో నమోదైన 48.8 డిగ్రీల సెల్సియస్‌ను ఈ సారి అధిగమించవచ్చని అంచనా వేస్తున్నారు. ఇటలీ రాజధాని రోమ్‌లో మధ్యాహ్నం వేడి 40 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. కర్బన ఉద్గారాల నియంత్రణలో విఫలమైతే భూ తాపం పెరిగిపోయి ఉష్ణోగ్రతలు భరించలేని స్థాయికి చేరుకుంటాయని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఫ్రాన్స్ అల్లర్లలో 700 మందికి పైగా జైలు



**పారిస్:** గత నెల చివర్లో ఫ్రాన్స్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి 700మందికి పైగా జైలు శిక్ష విధించారు. మొత్తంగా, 1,278 తీర్పులు ఇవ్వగా, విధ్వంసం, పోలీసు అధికారులపై దాడి, తదితర ఆరోపణలపై 95 శాతం మందిని దోషులుగా నిర్ధారించినట్లు ఆ దేశ న్యాయ మంత్రి ఎరిక్ డుపాండ్-మోరెట్టి తెలిపారు. న్యాయాధికారుల దృఢమైన వైఖరిని ఆయన ప్రశంసించారు. ఒక పోలీసు అధికారి పారిస్‌కు పశ్చిమాన ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఉత్తర ఆఫ్రికా మూలాలు ఉన్న 17 ఏళ్ల యువకుడిని కాల్చిచంపడంతో గత నెల 27 నుండి ఫ్రాన్స్‌లోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. 2005 తరువాత ఫ్రాన్స్‌లో ఈ స్థాయిలో హింస చెలరేగటం తిరిగి ఇప్పుడే. నాలుగు రోజు తీవ్రమైన ఘర్షణల తర్వాత అల్లర్లు అదుపులోకి వచ్చాయి. హింసను అదుపుచేసేందుకు పోలీసు ప్రత్యేక బలగాలు, సాయుధ వాహనాలతో సహా సుమారు 45,000 మంది భద్రతా బలగాలను మోహరించారు. ఈ అల్లర్లఓ అరెస్టయిన 3,700 మంది వ్యక్తుల సగటు వయస్సు కేవలం 17 సంవత్సరాలు మాత్రమే. మైనర్‌లను ప్రత్యేక పిల్లల కోర్టుల్లో హాజరుపరిచారు.

## ఏఐ వినియోగంపై నియంత్రణ అవసరం

- భద్రతా మండలిలో సభ్యదేశాల అభిప్రాయం -




**ఐక్యరాజ్యసమితి:** ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్ (ఏఐ-కృత్రిమ మేధస్సు) వినియోగంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై భద్రతా మండలి మంగళవారం తొలిసారిగా సమావే శాన్ని నిర్వహించింది. సాంకేతికత కళ్లెం లేని గుర్రంలా మారకూడదని చైనా పేర్కొంది. ప్రజల భావాలను సెన్సార్ చేయడానికి, అణచివేయడానికి దీనిని ఉపయోగించ వద్దని అమెరికా హెచ్చరించింది. సమావేశానికి అధ్యక్షత వహించిన బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి జేమ్స్ క్లీవర్లీ మాట్లాడుతూ మానవ జీవితంలోని ప్రతి అంశాన్ని ఏఐ ప్రభావితం చేస్తోందన్నారు. ఏఐ వినియోగానికి సరిహద్దులు లేవన్నారు. ప్రపంచస్థా యిలో పర్యవేక్షణ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులను పరిష్కరించడంలో, ఆర్థిక వ్యవస్థలను పెంచడంలో సహాయపడుతుందన్నారు. అయితే ఈ సాంకేతికత తప్పుడు సమాచారానికి ఆజ్యం పోస్తుందని, అయు ధాల అన్వేషణలో ప్రభుత్వాలతో పాటు, ప్రభుత్వేతర సంస్థలు, ముఠాలకు కూడా సహాయం చేయగలదని హెచ్చరించారు. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ ప్రభుత్వేతర సంస్థల చేతుల్లో ఏఐ వినియోగం పపంచ శాంతి, భద్రతకు చాలా తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుం దన్నారు. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ, వాతావరణ మార్పులపై ఇంటర్‌గవర్న మెంటల్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసిన విధంగానే ఈ అసాధారణ సాంకేతిక పరిజ్ఞానాన్ని నియంత్రించే సమష్టి ప్రయత్నాలకు మద్దతుగా కొత్త సంస్థను ఏర్పాటు చేయాలని కొన్ని దేశాలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను గుటెర్రెస్ సమర్థించారు. చైనా రాయబారి జాంగ్ జున్ .. ఏఐని రెండంచుల కత్తిగా అభివర్ణించారు. దీని నియంత్రణకు మార్గ దర్శక సూత్రాలను రూపొందించటంలో సమితి సమన్వయ పాత్రకు తమ దేశం మద్దతు ఇస్తుందన్నారు. ఏఐ మంచిదా.. చెడ్డదా అనే విషయం చెప్పలేమని, మానవజాతి దానిని ఎలా ఉపయోగించుకుంటుంది, ఎలా నియంత్రిస్తుంది, శాస్త్రీయ అభివృద్ధిని భద్రతతో ఎలా సమతుల్యం చేస్తాము అనే దానిపైనే దాని మంచి, చెడులు ఆధారపడి ఉంటాయన్నారు. మండలిలో అమెరికా ప్రతినిధి జెఫ్రీ డెలారెంటిస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అన్ని దేశాలు కూడా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే బాధ్యత కలిగిన భద్రతా మండలి ఏఐ గురించి కూడా చర్చించాలని రష్యా అభిప్రాయపడింది.

## అగ్నిపర్వత మెరుపులు



**ఆంటిగ్వా:** గ్వాటెమాలాలోని ఓ అగ్నిపర్వతం విస్ఫో టనం చెందినట్లుగా కనిపాస్తున్న ఈ ఫోటో ఇంటర్నెట్ లో వైరల్‌గా మారింది. సెర్గియో గార్సియా ఆంటిగ్వాలో అనే వ్యక్తి జూలై 10న తీసిన వీడియోలో ఒక దృశ్య మిది. వాస్తవానికి అగువా అగ్నిపర్వతం పైన మెరుపులు వచ్చిన క్షణంలో ఆంటిగ్వాలో ఆ దృశ్యాలను కెమేరాలో బంధించారు. అగ్నిపర్వతం బద్దలైనట్లుగా కనిపిస్తున్న ఈ దృశ్యాలను 3.23 లక్షల మంది వీక్షించారు.



# నువ్వా పేదవాడివి జగన్?

చంద్రబాబుకి ఉన్నది
- ఒక్క ఇల్లు

## జగన్ రెడ్డికి రాష్ట్రంలో దేశంలో ఉన్న రి ఇళ్ళు



పులివెందుల ప్యాలెస్




హైదరాబాద్ లోటస్‌పాండ్



తాడేపల్లి ప్యాలెస్



కడప ప్యాలెస్



విశాఖ రుషికొండ పైన



బెంగుళూరు యలహంకా ప్యాలెస్

## చెన్నై ప్యాలెస్, ముంబై, కలకత్తాలలో భవనాలు